ప్రజాశక్తి

బుధవారం 22 మార్చి 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

మా సమస్యలు పరిష్కరించండి

బందరు, విజయవాడల్లో ఆశాల ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ, బందరు కలెక్టరేట్

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విజయవాడ ధర్నా చౌక్, బందరు డిఎంఅండ్‌హెచ్‌ఒ కార్యాలయం వద్ద ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆశాలు మంగళవారం ధర్నా నిర్వహించారు. విజయవాడలో జరిగిన కార్యక్రమానికి యూనియన్ జిల్లా అధ్యక్షులు ప్రత్తిపాటి జ్యోతి అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మీ మాట్లాడుతూ ఆశ



బందరులో...

వర్కర్ల న్యాయమైన సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆశ వర్కర్లు గత 15 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణులు, బాలింతలకు, శిశువులకు, ఆరోగ్య సేవలు అందించడంలో ఎనలేని కషి చేస్తున్నా, వీరి సంక్షేమం ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. సచివాలయాలకు ఆశాల్ని మ్యాపింగ్ చేసే క్రమంలో పని భారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రకరకాల సర్వేల పేరుతో, సంవత్సరానికి 30 రికార్డులు రాయిస్తున్నారని, ఈ రికార్డుల నిర్వహణకు అయ్యే ఖర్చు ఆశ వర్కర్లే భరించాల్సి వస్తుందని ఆమె వాపోయారు. అంతేకాకుండా వ్యాక్సిన్ క్యారియర్లు, మందులు పిహెచ్‌సిల నుండి తీసుకురావాల్సిన బాధ్యత ఆశ వర్కర్లదే అని కొన్నిచోట్ల అధికారులు చెప్పడం వల్ల, వచ్చే వేతనంలో సగం రవాణా ఛార్జీలకు ఖర్చవుతుందని తెలిపారు. ఆశ వర్కర్లకు సంక్షేమ పథకాలు వర్తింప చేయట్లేదని, చివరికి భర్త చనిపోతే ఒంటరి మహిళలకు ఇచ్చే పెన్షన్ కూడా ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ యూనియన్

విజయవాడలో...



ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల మాట్లాడుతూ ఎన్‌సిడిసిడి, లెప్రసీ సర్వేలు ఆన్లైన్ చేసే పని ఆశ వర్కర్లు కాకపోయినా వారితో చేయిస్తున్నారని, స్మార్ట్ ఫోన్లు నాణ్యమైనవి ఇవ్వకపోవడంతో అవి పని చేయట్లేదని, అయినప్పటికీ ఆశ వర్కర్ల సొంత ఫోన్లలో కొనుక్కుని డ్యూటీ చేస్తున్న ఫొటోలు పెట్టాలని ఏ రకంగా ఒత్తిడి చేస్తారని ఆమె ప్రశ్నించారు. సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు ఆశాలకు మద్దతు తెలియజేశారు. అనంతరం జిల్లా వైద్యాధికారి ఎం.సుహాసినికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకటేశ్వరరావు,ఉపాధ్యక్షులు డి.వి.కష్ణ, నాయకులు ఎం.వి సుధాకర్, కె.దుర్గారావు, కోటి బాబు, (మిగతా 6లో)

నేడు ఉగాది సాంస్కృతిక సంబరాలు

ప్రజాశక్తి-విజయవాడ: ఉగాది సందర్భంగా జాషువా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో 78 కళాసంస్థల ఆధ్వర్యాన ఉగాది సాంస్కృతిక ఉత్సవాలు ఉగాది రోజున ఉదయం 9 గంటలకు విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె), బాలోత్సవభవన్, చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియంలలో జరుగుతాయని ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవంలో కవిసమ్మేళనం, చిత్రకళా ప్రదర్శన, ప్రజాపాటకు శాస్త్రీయ నృత్య నీరాజనం, రాజ్యాంగ శ్రవణం, మ్యాజిక్, నచ్చింది ఆడు...వచ్చింది పాడు, సినిమాపాటల కచేరి, పుస్తకావిష్కరణ వంటి కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెజీషియన్ క్రాంతికార్ అపూర్వ ఇంద్రజాల ప్రదర్శన, వేమన పద్యాలకు వేసిన బొమ్మల చిత్రమాలిక ఆవిష్కరణ ఉంటాయని తెలిపారు. ఒకేసారి ఐదు వేదికలపై జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో 500 మందికిపైగా పాల్గొంటారని తెలిపారు.

ఆగని కిడ్నీ మరణాలు

చికిత్స పొందుతూ ఎ.కొండూరు వాసి మృతి

ప్రజాశక్తి-ఎ.కొండూరు: ఎ.కొండూరు మండలంలో కిడ్నీ వ్యాధిబారిన పడిన వారు మరణిస్తూనే ఉన్నారు. మండల కేంద్రమైన ఎ.కొండూరులో కిడ్నీ వ్యాధితో బాధపడుతూ సోమవారం రాత్రి ఒకరు మరణించారు. ఎ.కొండూరుకు చెందిన వేల్పుల యేసు (56) కిడ్నీ వ్యాధితో బాధపడుతూ విజయవాడలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. తన భర్త రెండు సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడని, వ్యాధి తీవ్రత పెరగడంతో వైద్యుల సలహా మేరకు డయాలసిస్ చేయిస్తున్నట్లు యేసు భార్య కుమారి వాపోయింది. తమక ుఎలాంటి ఆస్తి పాస్తులు లేవని, కూలీ పనులు చేసుకుని జీవిస్తున్నామని తెలిపింది. ఇప్పటివరకు తన భర్త వైద్యానికి రూ.2 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపింది. ఆర్థిక స్తోమత లేకపోవడం వల్ల తన భర్తకు మెరుగైన వైద్యం చేయించలేకపోయిందని వాపోయింది. యేసు మృతదేహాన్ని సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు, నాయకులు పానెం



ఆనందరావు మంగళవారం సందర్శించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిడ్నీ వ్యాధితో మృతిచెందిన గిరిజనులకు మాత్రమే ఆర్థిక సహాయం ఇస్తున్నారని, కులమతాలతో సంబంధం లేకుండా కిడ్నీ వ్యాధుల వల్ల మృతిచెందిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం మట్టి ఖర్చుల నిమిత్తం పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేయాలని కోరారు. కృష్ణా జలాలను మండలంలోని ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా సరఫరా చేయాలని, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పౌష్టిక ఆహారాన్ని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.



యేసు మృతదేహాన్ని సందర్శిస్తున్న సిపిఎం నాయకులు





మొక్కజొన్న పంట పరిశీలన

ప్రజాశక్తి -తిరువూరు : అకాల వర్షాలతో జిల్లాలో నష్టపోయిన మిర్చి, మొక్కజొన్న, మామిడి తదితర పంటల రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి పగడాల వీరాంజనే యులు డిమాండ్ చేశారు. తిరువూరు మండలంలోని జి. కొత్తూరులో అకాల వర్షాలతో పూర్తిగా దెబ్బతిన్న మొక్క జొన్న పంటను మంగళవారం ఆయన సంఘ నేతలతో కలిసి పరిశీలించారు. ఇప్పటి వరకు అయిన పెట్టుబడి ఎంత ని ఆంజనేయులు రైతులను అడిగి తెలుసు కున్నారు. ఈకార్యక్ర మంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మద్ది రెడ్డి వెంకటరెడ్డి, నాయకులు సాంబారు వెంకటేశ్వర్లు సిఐటియు నాయకులు కార్యదర్శి జానపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చిన్నారుల వైద్యానికి సాయం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది అనారోగ్యంతో బాధపడుతూ తీవ్రమైన మనోవేదనతో బాధపడు తున్న వారికి నేనున్నానంటూ ఆపన్న హస్తాన్ని అందిస్తూ వారు భవిష్యత్తుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భరోసానిస్తున్నరని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన గాదే సురేష్ కుమార్తెలు అంతు పట్టని అరుదైన వ్యాధితో బాధపడుతూ చికిత్స నిమిత్తం నెలకు సుమారు 20 వేల రూపాయలు ఖర్చు అవుతున్నందున ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులు ఉదయభాను దష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఆయన మానవతా దక్పథంతో జగనన్న విద్యా దీవెన కార్యక్రమానికి సంబంధించి తిరువూరు నియోజకవర్గానికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఉదయభాను చిన్నారుల పరిస్థితిని వివరించారు. స్పందించిన జగన్మోహన్ రెడ్డి తక్షణ సహాయం కింద లక్ష రూపాయలు ప్రకటించారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయభాను స్వగహంలో ఉదయభాను సతీమణి విమలభాను, యువనాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు లు గాదే సురేష్ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంజూరు చేసిన లక్ష రూపాయల చెక్కును వారికి అందించారు.

అనారోగ్యంతో సిపిఎం సభ్యుడు మారయ్య మృతి

ప్రజాశక్తి- రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని శ్రీరాంపురం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సభ్యుడు కామ్రేడ్ కిన్నెర మారయ్య (53) అనారోగ్యంతో మృతిచెందాడు. గత కొంతకాలంగా కిడ్నీ సమస్యలతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. మారయ్య



మృతితో సిపిఎం గొప్ప కార్యకర్తను కోల్పోయిందని సిపిఎం నాయకులు అన్నారు. ఆయన మృతదేహాన్ని పార్టీ మండల కార్యదర్శి జంగా వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు మద్ది రెడ్డి మాధవరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, గద్దల గోపయ్య, ఇశ్రాయేలు, రామిరెడ్డి తదితరులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

తిరుపతమ్మ ఆలయం నుంచి భద్రాద్రి రాముడికి తలంబ్రాలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : శ్రీ రామనవమిను పురస్కరిం చుకుని జరిగే భద్రాచలం శ్రీ రామ చంద్రుని కళ్యాణానికి మంగళవారం గోటితో వలచిన తలంబ్రాలను స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం నుండి పంపించారు. ముందుగా మండలంలోని అనిగండల పాడు, వత్సవాయి మండలంలోని వేమవరం, రామాలయాలు వద్ద నుండి మహిళలు భక్తి శ్రద్ధ లతో ప్రజలు సుభిక్షం గా ఉండాలని కోరుతూ గోటి తో వలచిన వడ్లు తలంబ్రాలు గా తిరుపతమ్మ అమ్మవారి సన్నిధిలో హైందవ భక్తురాలు ప్రసన్న, సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో మహి ళలు కల్లూరి శ్రీవాణి, నవనీత,అరుణ పద్మావతి పాల్గొన్నారు.

ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా బండి మల్లిఖార్జునరావు, కార్యదర్శిగా పందిరి హరి కిరణ్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బండి మల్లికార్జునరావు... ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్‌ను మంగళవారం మర్యాద పూర్వ కంగా కలిశారు. రాజకీయాలకు అతీతంగా లాయర్లు అందరూ ఐక్యంగా ఉండాలని ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు. లాయర్ల సంక్షేమానికి తన వంతుగా కషి చేస్తానని హామీ ఇచ్చారు. పీపీ ఈశ్వర ప్రగడ రంగారావు, పందిరి హరికిరణ్, అమీన్, పింగళి, సైదా పాల్గొన్నారు.

బహిరంగ మార్కెట్ ధరను నష్ట పరిహారంగా చెల్లించాలి

● జెసికి రాయనపాడు రైతుల వినతి

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి విస్తరణ భాగంగా భూ సేకరణ లో రైతులకు బహిరంగ మార్కెట్‌లో గల ధరను నష్ట పరిహారం గా చెల్లించాలని రైతులు కోరారు. విజయవాడ-ఖమ్మం గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి విస్తరణకు అవసరమైన భూ సేకరణకు సంబంధించి విజయవాడ రూరల్,రాయనపాడు గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రైతులతో ముఖాముఖీ గా మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ బహిరంగ మార్కెట్ లో ఎకరా ధర రూ.1.80 కోట్లు ఉందని వివరించారు. అదేవిధంగా సమీప గ్రామమైన జక్కంపూడి లో ఇచ్చిన ధరనైనా చెల్లించాలని కోరారు. భూ యజమానులు వారి వారి భూములకు ఎంత ధర కావాలో నన్న పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో సేకరించిన భూములకు రైతులకు ఎటువంటి నష్టం లేకుండా పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. ఏ రైతుకు నష్ట లేకుండా పరిహారం చెల్లిస్తామని జాయింట్ కలెక్టర్ హామి ఇచ్చారు. సమావేశంలో భూ సేకరణ విభాగ సూపరింటెండెంట్ సిహెచ్. దుర్గాప్రసాద్, విజయవాడ రూరల్ తహశీల్దార్ పి. జాహ్నవి, డిప్యూటి తహశీల్దార్ ఏ. రాజేష్, మాజీ వైస్ ఎం పి పి. కాటాంనేని పూర్ణచంద్రరావు, మాజీ ఎంపిటీసి. చిగురుపాటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - విజయవాడరూరల్ : ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కమిటీలు ఆధ్వర్యంలో 10 వ తరగతి మోడల్ పరీక్ష నిర్వహించారు. ఈ మోడల్ పరీక్షలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానోత్సవ కార్యక్రమం విజయవాడ రూరల్ మండలం పరిధిలోని పాఠశాల వారిగా ఫస్ట్, సెకండ్ వచ్చిన విద్యార్థులకు బహుమతులు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏం.సోమేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.మనోహర్ , హెచ్ఎం భూపాల్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 3 నుంచి జరుగుతున్న పదోతరగతి పబ్లిక్ పరీక్షలులో అత్యధిక మార్కులు సాధించాలని ఆయన విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు విద్యార్థులు ముందుకు వెళ్లాలంటే ఒక లక్ష్యం పెట్టుకొని చదవాలని అన్నారు. విద్యారంగంలో వస్తున్న మార్పులను గమనించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నిర్వహించిన ప్రజ్ఞా వికాసం పరీక్షలో విజేతగా నిలిచిన విద్యార్థులు రానున్న



రోజుల్లో చదువులో ముందుకు వెళ్లాలని కోరారు. విద్యార్థులు తమకు తామే పోటీగా భావించి ఒత్తిడి లేకుండా చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామవరప్పాడు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.ఏ.వి.తయరు, ఎంపీడీవో భార్గవి, జెడ్పిటిసి సువర్ణరాజు, ఎంపీపీ ప్రసన్నకుమారి, ఎం ఇ ఓ. వెంకటరత్నం, నిడమానూరు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్, నున్న జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్.ఎం భూపాల్ రెడ్డి, రేడియంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ పాల్గొన్నారు

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-మైలవరం : రక్తదానం ప్రాణదానం తో సమానం అని ఎల్బీఆర్ సీఈ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు అన్నారు.స్థానిక ఎల్బీఆర్ సీఈ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారిని ఆదుకోవచ్చని తద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చు అన్నారు. ఆరోగ్యవంతులుగా ఉన్న యువతి,యువకులు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 69 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్ రెడ్డి,ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి శివ హరిప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే హరినాథ్ రెడ్డి,గూడూరు నాగిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

మునేటికి వరద

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కు పెనుగంచిప్రోలు మునేటికి భారీ వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. నిన్నటి వరకు చుక్క నీరు లేని మున్నేటిలో రాత్రి నుండి వరద నీరు భారీగా రావడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద మునేటిలో తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న వ్యాపార దుకాణాల యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వరద ప్రవాహం అధికమైతే దుకాణదారులు పూర్తిగా ఖాళీ చేసి బయటకు రావాలని అన్నారు. రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు వరద ప్రవాహం ను దగ్గర వుండి పర్యవేక్షిస్తున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-గంపలగూడెం : మండలంలోని కొనిజర్ల గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ రైస్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టన్ డిటీ నాగరాజు తెలిపారు. సోమవారం అర్ధరాత్రి 11 గంటల సమయంలో విజయవాడ విజిలెన్స్ సీఐ వసంతరావు, వీఆర్వో వెంకటేశ్వ రరావుతో కలిసి దాడి నిర్వహించగా గ్రామానికి చెందిన గరికే శివ ఇంటి నందు 54 క్వింటాళ్లు పిడిఎస్ రైస్ నిలువ చేసినట్లు గుర్తించామన్నారు. వీటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పట్టణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండో రోజు మంగళవారం నిరసన కార్యక్రమాన్నిండా జగ్గయ్యపేట- కోదాడ రోడ్ లో చేపట్టారు. విజయవాడ బార్‌కు చెందిన న్యాయవాది కుమార్తెకు లైంగిక వేధింపులకు పాల్పడగా ఫిర్యాదు చేసేందుకువెళ్లిన న్యాయవాదిపట్ల సిఐ వ్యవహరించిన తీరుకు నిరసనగా నిరసన చేశారు. పలువురు న్యాయవాదులు నినాదాలు చేసి మాట్లాడారు. సెక్రటరీ దామాల సంతోష్, జోనేబోయిన శ్రీనివాసరావు, కరణం నరసింహారావు, కృష్ణయ్య, బెజవాడ బిక్షమయ్, అన్నేపాక కాంతారావు, శ్రీనివాసరావు, గౌడు, ఎలమంచిలి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

ఏకాగ్రతతో చదవాలి

ప్రజాశక్తి- తిరువూరు : పదవ తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు అవ్వాలని గానుగపాడు సర్పంచ్ వి. కృష్ణవేణి అన్నారు. మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు నిర్వహించిన వీడ్కోలు వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్న కొద్దిపాటి సమయాన్ని వథా చేయకుం డా ఆత్మవిశ్వాసంతో చదవాలని తెలి పారు. పదవ తరగతితో చదువు ఆప కుండా ఉన్నత విద్యను అభ్యసించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. జి.ఆదిలక్ష్మి సూచించారు. ఉపాధ్యా యులు ఎం. రాంప్రదీప్, సుదర్శన్, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, రాము, శోభ,రామాచారి, ప్రసన్న, రాంబా బు,ప్రాథమిక పాఠశాల తల్లి తండ్రుల కమిటీ చైర్మన్ ఎస్ కె.నాగుల్ మీరా పాల్గొన్నారు.

పేరు మార్పు

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, వింజరంపాడు గ్రామ కాపురస్తులు కొడవళ్ళ వెంకటేశ్వరరావు గారి భార్య కొడవళ్ళ వాణి అను నేను తెలుపుకొనునది ఏమనగా... వివాహమునకు ముందు నా స్కూల్ రికార్డులలో కుంభం వాణి శ్రీ అమ్ములు గా నా పేరు నమోదు అయివున్నది. వివాహం తదుపరి నా పేరు కొడవళ్ళ వాణి గా మారినది. నా ఆధార్‌కార్డు, ఓటరుకార్డు, బ్యాంక్ అకౌంట్లలో కొడవళ్ళ వాణి అనే పేరుతోనే వున్నవి. కావున నా పేరు కొడవళ్ళ వాణిగా పరిగణించగలరు.

ఇట్లు
కొడవళ్ళ వాణి, భర్త: వెంకటేశ్వరరావు
వింజరంపాడు గ్రామం,
పెదపారుపూడి మండలం, కృష్ణాజిల్లా.
సెల్ : 9866891920

మహారాజశ్రీ అవనిగడ్డ సీనియర్ సివిల్‌జడ్జి కోర్టువారి సముఖమునకు
ఓ.యస్. నెం. 9/2019

బిట్వీన్ :
దేసు వెంకట సుమాల్య ... ప్లెయింటిఫ్
అండ్
1. గోళ్ళ లక్ష్మీకుమారి
2. గోళ్ళ చంద్రమోహన్
3. గోళ్ళ సంధ్యా ... డిఫెండెంట్స్

2వ ప్రతివాది : గోళ్ళ చంద్రమోహన్, తండ్రి : లేటు భాస్కరరావు, ఆర్/ఓ, పెదకళ్ళేపల్లి రోడ్డు, చల్లపల్లి గ్రామం, చల్లపల్లి మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు దావాను వాది తన వద్ద గోళ్ళ భాస్కరరావు గారు ప్రామిసరీ నోటు ద్వారా అప్పుగా పుచ్చుకున్న రొఖ్ఖం తీర్మానించకనే మరణించటంతో సదరు బాకీని రాబట్టుకొను నిమిత్తం వారి వారసులపై వాది పై నెంబరు దావాను దాఖలు చేయగా సదరు దావాను 2వ ప్రతివాదికి దావా నోటీసు నిమిత్తం ది. 29-3-2023వ తేదీన వాయిదా అయివున్నది. కావున సదరు 2వ ప్రతివాదిగారు ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చుకోవలెను. లేనియెడల పరోక్షంగా తీర్మానించబడును.

అవనిగడ్డ
ది.21-3-2023

శ్రీ బడే వెంకట శేషగిరిరావు, ఎం.ఎ., ఎల్.ఎల్.బి.,
ప్లెయింటిఫ్ తరపు న్యాయవాది
అవనిగడ్డ. సెల్ : 7396364622.

మహారాజశ్రీ అవనిగడ్డ సీనియర్ సివిల్‌జడ్జి కోర్టువారి సముఖమునకు
ఓ.యస్. నెం. 10/2019

బిట్వీన్ :
దేసు మామయ్య ... ప్లెయింటిఫ్
అండ్
1. గోళ్ళ లక్ష్మీకుమారి
2. గోళ్ళ చంద్రమోహన్
3. గోళ్ళ సంధ్యా ... డిఫెండెంట్స్

2వ ప్రతివాది : గోళ్ళ చంద్రమోహన్, తండ్రి : లేటు భాస్కరరావు, ఆర్/ఓ, పెదకళ్ళేపల్లి రోడ్డు, చల్లపల్లి గ్రామం, చల్లపల్లి మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు దావాను వాది తన వద్ద గోళ్ళ భాస్కరరావు గారు ప్రామిసరీ నోటు ద్వారా అప్పుగా పుచ్చుకున్న రొఖ్ఖం తీర్మానించకనే మరణించటంతో సదరు బాకీని రాబట్టుకొను నిమిత్తం వారి వారసులపై వాది పై నెంబరు దావాను దాఖలు చేయగా సదరు దావాను 2వ ప్రతివాదికి దావా నోటీసు నిమిత్తం ది. 29-3-2023వ తేదీన వాయిదా అయివున్నది. కావున సదరు 2వ ప్రతివాదిగారు ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చుకోవలెను. లేనియెడల పరోక్షంగా తీర్మానించబడును.

అవనిగడ్డ
ది.21-3-2023

శ్రీ బడే వెంకట శేషగిరిరావు, ఎం.ఎ., ఎల్.ఎల్.బి.,
ప్లెయింటిఫ్ తరపు న్యాయవాది
అవనిగడ్డ. సెల్ : 7396364622.

పత్రికా ప్రకటన
జనరల్ నోటీసు
మహారాజశ్రీ గుడివాడ సీనియర్ సివిల్ జడ్జి వారి న్యాయస్థానములో
యన్.ఒ.పి.నెం.02/2023

బిట్వీన్:
మసిముక్కు సుబ్బరాజు ...పిటీషనర్
అండ్
1. స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా, రిప్రజంటెడ్ బై ఇట్స్ మేనేజరు, గుడివాడ మెయిన్ బ్రాంచ్, గుడివాడ.
2. పోస్టుమాస్టర్, హెడ్ పోస్టాఫీసు, కోర్టు రోడ్డు, గుడివాడ.
3. మసిముక్కు నటరాజు
4. మసిముక్కు భారతీదేవి
5. అరిసెనపల్లి గాయత్రీదేవి
6. బొట్టా ఉమావెంకట రాజ్యలక్ష్మి
7. మసిముక్కు బేబిశ్రీనివాస్ రామకృష్ణరాజు

...రెస్పాండెంట్స్

మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు పై నెంబరు సక్సేషన్ ఒరిజినల్ పిటీషన్ నెం.02/2023, ది.17-04-2023 (2023 వ సంవత్సరము ఏప్రిల్ నెల 17 వ తారీఖున)రెస్పాండెంట్స్ 1 నుండి 7 వార్లు పై తేదిన పై గౌరవనీయులైన న్యాయస్థానము నందు వీరు స్వయంగా గానీ, లేదా మీ వకీలు ద్వారా గానీ సదరు పై నెంబరు 02/2023 ఒ.పి నందు ఉదయం 10-30 గం॥లకు హాజరు కావలసియున్నది. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షము నందు మహారాజశ్రీ గౌరవ నీయులైన సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు పై నెంబరు 02/2023 సక్సేషన్ ఒ.పి నందు పిటీషనరు కోరిన విధముగా ఇందులో రెస్పాండెంట్స్ అయిన మీకు వ్యతిరేకముగా పైనెంబరు సక్సేషన్ ఒరిజినల్ పిటీషనును పరిష్కరించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు
పి.వెంకటరాజు గారు,
అడ్వకేట్, గుడివాడ.

గృహ నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు :కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో గృహ నిర్మాణానికి సంబంధించి ఉగాది లక్ష్య సాధనలో రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉన్నామని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా వెల్లడించారు. మంగళవారం కలెక్టరేట్ వీసీ హాలు నుండి జిల్లాలోని ఎంపీడీఓలు, తహసీల్దార్లు, హౌసింగ్, ఆర్ డబ్ల్యుఎస్, విద్యుత్ తదితర మండల అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి గృహనిర్మాణం, హెల్త్, స్కూల్ ఎడ్యుకేషన్ తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లాలో గృహనిర్మాణంలో ఉగాది లక్ష్య సాధనలో 80 శాతం లక్ష్యాన్ని సాధించామని, ఈ నెల 31 నాటికి నూరు శాతం సాధించాలన్నారు. డివిజన్ల వారీగా ఉగాది గృహ నిర్మాణ లక్ష్యం కలెక్టర్ వివరిస్తూ బందరు డివిజన్ 84 శాతం, ఉయ్యూరు డివిజన్ 80 శాతం, గుడివాడ డివిజన్ 74 శాతం సాధించాయన్నారు. వెనుకబడిన గుడివాడ, ఉయ్యూరు డివిజన్లు నూరు శాతం లక్ష్య సాధన కోసం కృషి చేయాలని, రోజువారీ గృహ నిర్మాణ లక్ష్యం నిర్దేశించుకుని ముందుకు వెళ్లాలన్నారు. రూఫ్ లెవెల్ స్థాయిలో ఉన్న గృహాలు దాదాపు పూర్తయినట్లేనని అట్టి లబ్ధిదారులు వెంటనే వారి గృహాలు పూర్తి చేసేటట్లుగా చూడాలన్నారు. లేఅవుట్లు తనిఖీ చేయాలని, ఏ అంశంలో వెనుకబడి ఉన్నారో గుర్తించి ముందుకు వెళ్లాలన్నారు. గుడివాడ డివిజన్లో అన్ని లేఅవుట్లలో మెరకపనులు, అప్రోచ్ రోడ్లు పూర్తి కాగా, లక్ష్య సాధన తక్కువగా ఉండటానికి కారణాలు



వివరించాలన్నారు. జాయింట్ కలెక్టర్ డా.అపరాజిత సింగ్ వీసీలో పాల్గొని రీసర్వే అంశంపై సమీక్షించారు. డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ, హౌసింగ్ పీడీ ఇన్చార్జి జివి. సూర్యనారాయణ, డిఎంఅండ్ హెచ్ డా.గీతాబాయి, డిఈఓ తాహేరా సుల్తానా పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : కల్లేపల్లి సోమయ్య ఏడవ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు స్థానిక ఆదరణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పళ్ళు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో భార్య సమాధానమ్మ కుమారుడు కప రాజుగ మనమళ్ళ అభిషేక్ సాత్విక్ పాల్గొన్నారు.

డిఎస్సీ ప్రకటన చేయాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో రోజురోజుకు నిరుద్యోగ సమస్య తీవ్రతరం అవుతున్నందున తక్షణమే మెగా డీఎస్సీ వేయాలని జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సముద్రాల అంబేద్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు వైయస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నాలుగేళ్లు పూర్తి అవుతున్న ఇప్పటికి ఒక జాబు క్యాలెండర్ కూడా విడుదల చేయకపోవడం నిరుద్యోగులను మోసం చేయడమే నన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఒక శ్వేత పత్రం విడుదల చేసి సంవత్సరానికి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో.. ఎన్ని బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేశారో చెప్పాలన్నారు.

'పది' విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు) : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్కూరులో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్‌ను దాతలు పంపిణీ చేశారు. విద్యార్థులకు పరీక్షకు అవసరమైన టువంటి రైటింగ్ ప్యాడ్, కంపాస్ బాక్స్, పెన్ను, పెన్సిల్ మరియు లాంగ్ స్కేల్‌లను సీతారామాంజనేయులు, శ్రీమన్నారాయణ వారి తల్లిదండ్రులైన సుబ్బయ్య, సుబ్బమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు అందించారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పంపిణీ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయం వద్ద ఘంటసాల నాగాయలంక కోడూరు మండలాల్లోని 8 మందికి అనారోగ్యం నిమిత్తం చికిత్స చేయించుకున్న వారికి రూ 4,44 వేల విలువైన చెక్కులను అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి సహాయం చేయాలనే సంకల్పంతోనే పనిచేస్తున్నారన్నారు.కృష్ణ ఎన్టీఆర్ గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, అవనిగడ్డ కోడూరు మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రమేష్ బాబు

పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- ఎపి కౌలు రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు తక్షణమే పరిహారాన్ని అందించటం ద్వారా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎపి కౌలు రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు డిమాండ్‌చేశారు. తోట్లవల్లూరు మండలంలోని తోట్లవల్లూరు, బద్రిరాజుపాలెం, కల్లంవారిపాలెం తదితర గ్రామాల్లో ఎపి కౌలురైతు సంఘం ప్రతినిధి బృందం మంగళవారం పర్యటించింది. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ అకాల వర్షాలతో మినుము, మిర్చి, కూరగాయలు, ఉద్యానవన తదితర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. రాష్ట్రప్రభుత్వం తక్షణమే స్పందించి అధికార యంత్రాంగం ద్వారా పంటల నష్టం వివరాలను సేకరించి పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత రెండు, మూడు నెలలుగా ధాన్యం విక్రయించి రైతులకు డబ్బులు చెల్లించకపోవటం దారుణమన్నారు. సర్వర్లు పనిచేయక



పోవడంతో రెండు నెలల క్రితం ప్రభుత్వమే ఆఫ్లైన్లో కొనుగోలు చేసిందన్నారు. ఆ ధాన్యం వివరాలు నేటికీ ఆన్లైన్ చేయకపోవడంతో డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి కౌలు రైతుసంఘం అధ్యక్షులు కోసూరు శివనాగేంద్రం, ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు శీలం ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్లను ఆన్‌లైన్ చేయాలి

- ఎపి రైతుసంఘం రాష్ట్ర కోశాధికారి వై.కేశవరావు

ప్రజాశక్తి-ఉయ్యూరు : రైతులు ఆఫ్‌లైన్‌లో విక్రయించిన ధాన్యం వివరాలను ఆన్‌లైన్ చేసి డబ్బులు త్వరగా అందే ఏర్పాటుచేయాలని ఎపి రైతుసంఘం రాష్ట్ర కోశాధికారి వై.కేశవరావు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఉయ్యూరులోని రైతుసంఘం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విత్తనం నుండి కొనుగోలు వరకు ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటుందని, దానికోసమే ఆర్ బి కే లు ప్రారంభించామని, ఇది రైతుల ప్రభుత్వమని గొప్పలు చెప్పిన ప్రభుత్వం నేడు ధాన్యం రైతులను కష్టాలపాలు చేస్తోందని విమర్శించారు. కృష్ణాజిల్లా



రైతుసంఘం శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజులపాటి రామాంజనేయ ప్రసాద్, గౌరిశెట్టి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కొల్లి వెంకట్రామయ్య, జిల్లాలోని మండల రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

'డిమాండ్లు పరిష్కారమయ్యే వరకూ పోరాటం'

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్స్ పరిష్కరించే వరకు అమరావతి జేఏసీ ప్రకటించిన కార్యాచరణ కొనసాగిస్తామని ఏపీ అమరావతి జేఏసీ రాష్ట్ర కోశాధికారి టి మురళీకృష్ణ నాయుడు స్పష్టం చేశారు. కార్యాచరణ అమల్లో భాగంగా మంగళవారం కలెక్టరేట్లో వివిధ విభాగాల్లో జేఏసీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం పి ఆర్ సి, డిఎ అరియర్స్ పెండింగ్ పెట్టిందని ఈ బకాయిలు అన్ని ఈ నెలాఖరులోగా చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణ జిల్లా ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ టి. సతీష్ కుమార్, కార్యదర్శి వై వి.రావ్, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎపి ఆర్ ఎస్ ఆర్ జిల్లా కార్యదర్శి ఎంవి. శ్యామ్‌నాథ్ పాల్గొన్నారు.

ఘనంగా మెట్లపల్లి స్కూలు వార్షికోత్సవం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం మెట్లపల్లి ఎంపీపీ పాఠశాల వార్షికోత్సవం మంగళవారం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు అనగాని రవి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని చెప్పారు. బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్లాలని పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. చిలకపాటి దుర్గ, గ్రామ సర్పంచ్ రాంబాబు , పెద్దలు చిలకపాటి మోహనరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్, జోజి బాబు, వైస్ చైర్మన్ జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుందరీ బాయి పాల్గొన్నారు.

ప్రత్యేక ఆధార్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : కేంద్ర ప్రభుత్వ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి పి. రాంబాబు సూచించారు. మండల పరిధిలోని పురిటిగడ్డ సచివాలయంలో ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డును అప్ డేట్ చేసుకోవాలన్నారు. కార్డు చేసుకునేందుకు ఎటువంటి రుసుము చెల్లించి అవసరం లేదని వివరించారు కావున కాటుదారులందరి అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి రాజుల పాటి శ్రీనివాసరావు, సచివాలయం మహిళ కానిస్టేబుల్ రాజ్యలక్ష్మి, ఆపరేటర్ ఓంకార్ సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు

కపిలేశ్వరపురంలో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-పమిడిముక్కల : రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కుమార్ రాజా అన్నారు. మండలంలోని గ్రామంలో కపిలేశ్వరపురం గ్రామంలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రైతుల పాలిటి శాపంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాతినేని రామబ్రహ్మం, కొడాలి కోటేశ్వరరావు, జగదీష్, మోటూరు వెంకటసుబ్బయ్య, లింగంనేను రామారావు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో దళితులకు అన్యాయం : కొల్లు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం మంగినపూడి గ్రామంలో మంగళవారం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర అధ్యక్షతన వైసిపి పాలనలో దళితులకు జరిగిన అన్యాయంపై దళితవాడలో 'జగన్‌రెడ్డి చేతిలో దగాపడ్డ దళిత జాతి' అనే కార్యక్రమంపై ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఈసందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో దళితులకు ఇచ్చిన అనేక పథకాలను ఈ ప్రభుత్వం రద్దుచేసి దళితులను నట్టేట ముంచిందన్నారు. మండల పార్టీ అధ్యక్షులు కుంచె నాని క్లస్టర్ ఇంచార్జ్ లంకె శేషగిరి, మంగినపూడి ఎస్సీ సెల్ నాయకులు జల్లుల నరసింహారావు, మద్దాల బాబురావు, కొక్కిలిగడ్డ సదానంద కిషోర్ పాల్గొన్నారు.

టిక్కెట్ల తనిఖీల్లో రూ.కోటి జరిమానా వసూలు

ప్రజాశక్తి-గుడివాడ : 2022-23 ఆర్థిక సంవత్సరంలో సిటిఐ గుడివాడ స్క్వాడ్ అధికారి ఎమ్ జె మాథ్యూస్ అత్యధికంగా టిక్కెట్ తనిఖీ ఆదాయాలు రూ.1.02 కోట్లు సాధించి రికార్డ్ సృష్టించినట్లు డివిజనల్ రైల్వే మేనేజర్ శివేంద్ర మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడ స్క్వాడ్‌లో చీఫ్ టిక్కెట్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎమ్.జె మాథ్యూస్ టిక్కెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారి వద్ద నుండి, సక్రమంగా ప్రయాణిస్తు అన్-బుక్ చేయని సామానుల ద్వారా కోటి రెండు లక్షల 35 వేల 710 రూపాయల జరిమానాలు వసూలు చేశారన్నారు. మ్యాథ్యూస్ కృషి ఫలితంగానే టిక్కెట్ చెకింగ్ సిబ్బందిలో విజయవాడ డివిజన్ వార్షిక సంవత్సరంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ అగ్నిమాపక కేంద్రాన్ని రీజినల్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాలు జరిగినప్పుడు వాటి తీవ్రతను తగ్గించేందుకు ఏ విధంగా విధి నిర్వహణ చేయాలని అనే అంశంపై సిబ్బందికి అవగాహన కలిగించారు. వేసవికాలంలో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో వాటిని నివారించేందుకు ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ జె. ఆంజనేయులు, లీడింగ్ ఫైర్‌మాన్ యు. శ్రీనివాసరావు, కె. సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్ల పిహెచ్‌సికి నేషనల్ క్వాలిటీ సర్టిఫికెట్

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ఈ ఏడాది నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్ సర్టిఫికెట్ లభించింది. ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్ సర్టిఫికెట్ కు ఎంపిక చేశారు. ఈ మేరకు సంబంధిత మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ విశాల్ చౌహన్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మాచారం అందించారు. గత కొద్ది రోజుల క్రితం ఎన్ క్యూ ఏ ఎస్ ప్రోగ్రాం కింద ప్రత్యేక బందాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించి క్వాలిటీ సర్టిఫికెట్ ను అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓ పి డి, లాబరేటరీ, లేబర్ రూమ్ ఐపిడి, నేషనల్ హెల్త్ ప్రోగ్రాం, జనరల్ అడ్మినిస్ట్రేషన్ అంశాలను అధ్యయనం చేసి స్టాండర్డ్స్ సర్టిఫికెట్ను అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ మధురిమ లను విజయవాడలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఢిల్లీ రావు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎం సుహాసిని లు అభినందించారు. కంచికచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నేషనల్ క్వాలిటీ ఎస్యురెన్స్ స్టాండర్డ్ సర్టిఫికెట్ లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

వైయస్సార్ ఆసరా స్వయం సహాయక సంఘాలకు వరం

ప్రజాశక్తి మైలవరం : స్వయం సహాయ సంఘాలకు వైయస్సార్ ఆసరా వరం లాంటిదని వైఎస్ఆర్సిపి జిల్లా రైతు విభాగ అధ్యక్షులు జొన్నలగడ్డ గంగాధర్ రావు అన్నారు. మండలంలోని చంద్రాల గ్రామ సచివాలయంలో మంగళవారం సర్పంచ్ జొన్నలగడ్డ జ్యోతి అధ్యక్షతన మూడో విడత ఆసరా పథకం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు మేలు చేకూర్చే విధంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి వరుసగా మూడోసారి వైయస్సార్ ఆసరా పథకాన్ని ఈనెల 25వ తారీఖున విడుదల చేస్తారన్నారు. ఎంపీడీవో లక్ష్మి కుమారి, పంచాయతీ సెక్రటరీ, వెలుగు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారు.

సారా విక్రయాలు అరికట్టాలని మహిళల నిరసన



ప్రజాశక్తి-ఏ కొండూరు : కాపుసారా మత్తులో మునిగి తేలుతున్న తమ భర్తలు ఇళ్లకు కూడా రావడం లేదని ఆగ్రహించిన మహిళలు మంగళవారం విజయవాడ-తిరువూరు జాతీయ రహదారిపై బెల్టు షాపు ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. వివరాల్లోకి వెళితే మండలంలోని కష్ణారావు పాలెం గ్రామ సమీపాన జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న లారీ ఆఫీస్ ఎదుట పలువురు వ్యక్తులు డ్రింక్ షాపులు హొటల్లు పెట్టుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. వీరు వ్యాపారాల మాటున కాపు సారా. మద్యం విక్రయిస్తూ తమ భర్తలను పిల్లలను తాగుబోతులుగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామంలోని మహిళలు బెల్టు షాపు ఎదుట మంగళవారం ధర్నాకు దిగారు. సారా మద్యం అమ్మకాలనుఅరి కడితే తమ భర్తలు పిల్లలు ఇళ్లకు వస్తారన్నారు. ఇన్ని అనర్ధాలకు కారణమైన కాపు సారా విక్రయాలు వెంటనే అరికట్టాలని నినాదాలు చేశారు. వీరికీ మద్దతుగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పానెం ఆనందరావు నిరసన కార్యక్రమంలో పాల్గొని దశలవారీగా మధ్య నిషేధం చేస్తానన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆ విషయాన్ని మర్చిపోయారని, సారా విక్రయాలను అరికట్టవలసిన ఎక్సైజ్ అధికారులు అసలు పట్టించుకోవడంలేదని అన్నారు. ఈ విషయమై మహిళలు ఏ కొండూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో షేక్ ఫాతిమా సుభాన్ బి జమీల కరిముని ఖాజాబీ కరిముల్లా బీజాన్ మొయునుద్దీన్ తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిలిజెన్స్ పోలీసులే ఆపారు

తిరువూరు నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరుబాయి

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరులో ఇటీవల జరిగిన సిఎం పర్యటనలో తననూ ఎవ్వరూ అవమానపర్చలేదనీ, రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ తనను అవమానపర్చారంటూ కొందరు చేస్తున్న ప్రచారం అవాస్తవమ తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరుబాయి ఖండించారు. సిఎం పాల్గొన సభా వేదికపైకి ప్రొటోకాల్ ప్రకారం ఆహ్వానించే వారి పేర్లలో కలెక్టర్ ఇచ్చిన జాబితాలో తిరువూరు నగర పంచాయతీ ప్రథమ పౌరురాలిగా తమన పేరు కూడా ఉందని చెప్పారు. కానీ ఇంటిలిజెన్సీ పోలీసులకు ఇచ్చిన లిస్టులో తన పేరు లేదన్నారు. దీంతో తనను వేదిక పైకి వారు వెళ్లనీయకుండా అవమానించటంతో తాను వెనుతిరిగి వెళ తుంటే పార్టీ నాయకులు కలకొండ రజనీకాంత్ తదితరులు ఆమె చైర్ పర్సన్ అని చెప్పినా మాకిచ్చిన లిస్టులో ఆమె పేరులేనిదే ఎలా పంపుతామని పోలీసులు అనటంతో వెంటనే వాట్సాప్‌లో వచ్చిన జాబితాలో ఉన్న ఆమె పేరును నాయకులు చూపించినా పంపమని చెప్పడంతో వారు పోలీ సులతో గట్టిగా మాట్లాడి నన్ను సభా వేదికపైకి తీసుకెళ్లారని ఆమె చెప్పారు. అవమానంతో బాధపడుతున్న తనను మంత్రి బొత్స సత్యనారాయణ ఓదార్చి పొరపాటు ఎక్కడ జరిగిందో తెలుసుకుందామని చెప్పారని చైర్ పర్సన్ వివరించారు. కలెక్టర్ జాబితాలో పేరు ఉండి ఇంటిలిజెన్సీ పోలీసులకు ఇచ్చిన జాబితాలో తనాపేరు ఎందుకు తీసేశారో విచారణ చేయమని తాను కలె క్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు చైర్ పర్సన్ తెలిపారు.



విద్యార్థినికి అభినందనలు

ప్రజాశక్తి -తిరువూరు : ఆరో తరగతికే అరుదైన రికార్డు సొంతం చేసుకున్న విద్యార్థిని తాతా లక్ష్మీ ప్రియచందనను దక్షిణ భారత హిందీ ప్రచారసభ ప్రథమ శ్రేణి హిందీ ప్రచారక్ రేపాక రఘునందన్ సోమవారం అభినందించారు. ప్రచార సభ పంపిన శాలువా కప్పి విద్యార్థిని లక్ష్మీ ప్రియ చందనను సన్మానించారు. ప్రవీణ ఉత్తరార్ద పరీక్షలో ప్రియచందన ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి తిరువూరు మండల స్థాయిలో ప్రథమ స్థానం కైవ సం చేసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.

నూతన టెక్నాలజీ సిమెంట్‌పై అవగాహన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : రామ్‌కో సిమెంట్ కేవలం వ్యాపార పరంగానే కాకుండా భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటుందని రామ్‌కో సిమెంట్ సంస్థ సీనియర్ అధికారి బి నాగరాజు అన్నారు. ఇబ్ర హీంపట్నంలో మంగళవారం రామ్‌కో సూపర్ క్రిటీ నూతన టెక్నాలజీ సిమెంట్‌పై భవన నిర్మాణ కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు రామ్‌కో సిమెంట్స్ వారి ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ చదువులో ప్రతిభ కనబరిచిన వారి పిల్లలకు ఉన్నత చదువులకు తోడ్పాటు, అదేవిధంగా ఉన్నత చదువులు చదివిన వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వారి ఆరోగ్య పరిరక్షణకు క్యాంపులు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు కూడా నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఇబ్రహీంపట్నం రామ్‌కో సిమెంట్ డీలర్ శివానీ ట్రేడర్స్ అధినేత యక్కల శివ, రామ్‌కో సిమెంట్స్ టెక్నికల్ మేనేజర్ జి రవి టెక్నికల్ ఇంజనీర్ సాయికుమార్ శివానీ ట్రేడర్స్ యక్కల కళ్యాణ్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో చక్కని ఆరోగ్యం

ప్రజాశక్తి-కంచికచర్ల : చక్కని ఆరోగ్యం కోసం రోజువారీ ఆహారంలో చిరుధాన్యాల వినియోగం పెంచుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆర్‌జేడి ఉమారాణి తెలిపారు. మంగళవారం కేసర గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు, పిల్లల తల్లులకు పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 3 వరకు జరుగుతుం దన్నారు. చిరుధాన్యాలు వినియోగం పెంచడం, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడం ఈ కార్యక్రమ ముఖ్యఉద్దేశమన్నారు. బాల బాలికలు, యువతులు, గర్భిణులు, రక్తహీనత ఉన్న వారు మిల్లెట్లను ఆహారంగా తీసుకోవడం ద్వారా చక్కని ఫలితాలు పొందే అవకాశ ముంటుందన్నారు. సిడిపిఓ లక్ష్మీ భార్గవి, సూపర్వైజర్ షేక్ కరీమా, గ్రామ సర్పంచ్ పేరం నరసమ్మ, ఎంపీడీవో బాల శంకర్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో రాగిజావ ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాగిజావ అందించే కార్యక్రమాన్ని శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. నందిగామ ఆర్డీవో రవీంద్ర, నగర పంచాయతీ కమిషనర్ డాక్టర్ జయరాం, జడ్పిటిసి గాదెల బాబు, ఎంఈఓ బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయులు రాంబాబు నాయక్ పాల్గొన్నారు. కేతవీరునిపాడు గ్రామంలో ఎంపియుపి పాఠశాలలో ఎంపిపి అరిగెల సుందరమ్మ రాగిజావ విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపతిరావు, గ్రామ సర్పంచ్ నెలకుదిటి శిరిష, యుటిఎఫ్ ఎన్టిఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.నేతాజీ నగర్లో యార్డు చైర్మన్ మస్తాన్ ప్రారంభించారు. రసూల్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి వత్సవాయి :** వత్సవాయి జడ్పీ హైస్కూల్లో మండల జడ్పిటిసి సభ్యురాలు యేషపోగు దేవమణి శ్రీనివాస్ పిల్లలకు రాగిజావ అందించారు. వత్సవాయి సర్పంచ్ భూక్య సీతమ్మ, వత్సవాయి మండల వైస్ ఎంపీపీ కొలిక పోగు వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షులు రంగిశెట్టి ముక్తేశ్వరరావు, వైస్ సర్పంచ్ చింతల ఏడుకొండలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు :** మండలకేంద్రంలో ఎంపీపీస్ మెయిన్, ఎంపీపీ ఈస్ట్, ఎంపీపీ గర్ల్స్ పాఠశాలలో , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ పంచాయితీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, ఎంపీపీ గాంధీ, జెడ్పీటీసీ నాగమణి, ఎంపీటీసీ కాకాని స్రవంతి, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల. రామారావు లు ప్రారంభించారు. మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, జంగం విరమ్మ , పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సోమయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకాని హరి పాల్గొన్నారు.**ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ :** స్థానిక డివిజన్లో గల ప్రభుత్వ హైస్కూల్స్, ఎలిమెంటరీ స్కూల్స్ లో రాగిజావ పంపిణీని స్థానిక 63వ డివిజన్ కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మ ప్రారంభించారు. **ప్రజాశక్తి-గంపలగూడెం :** రాగిసంకటితో విద్యార్థులకు ప్రోటీన్స్ తో పాటు అధిక శక్తి కలుగుతుందని గంపలగూడెం మండలం విద్యాశాఖ అధికారి బి సోమశేఖర్ నాయక్ తెలిపారు. మంగళవారం రాగి సంకట ప్రారంభంలో భాగంగా పలు పాఠశాలను సందర్శించి విద్యార్థులకు రాగి సంకటను అందజేశారు.



నందిగామలో...



గంపలగూడెంలో..

కవికాలమ్

ఉగాది కోకిల

ఓ ఉగాది కోకిల
నీగొంతు వినబడటం లేదు
ఏ కొమ్మల చాటున దాగున్నావో
ఏ గుమ్మమావి చిగురులు తిని మత్తెక్కిన మైకంలో
ఏ గుబురుల మాటున గురక పెడుతున్నవో
ఓ ఉగాది కోకిల
వసంతుడు వచ్చిన
నీ గంతుల అలికిడి వినబడటం లేదు
నోటికి మాస్క్ పెట్టుకున్నావో
నీ నుదుట ఏదో వక్ర గీత కనిపిస్తోంది
పెదవి కదప లేక పోతున్నావ్
ఏమయందే కోకిల
ఇప్పుడు నీవు
రోగపిడిత వ్యాధిగస్తురాలువి
వర్షపు జల్లులుగా కురిసిన
విష రసాయన జల్లులు
మొక్క మొక్కకు గుప్పెడు గుప్పెడు
రసాయనపు ఎరువులు దిక్కు అవుతుంటే
చిగూరులు అన్నీ మృత్యు పత్రహరితం అవుతుంటే
ప్రాణి కోటికి ప్రాణ సంకటం అవుతుంటే
కోకిల నీతోపాటు ఎన్ని పక్షులు
కన్నీరు పెడుతూ
కాల గర్భంలో కలసిపోతున్నాయో
ఓ శోభకృతి
ఇప్పటికైనా విష రసాయన
కాలుష్యపు క్షోభ నుండి
అల్ప ప్రాణులను కాపాడండి
పర్యావరణన్ని పరిరక్షించండి



జి.ఎన్.ఎల్.జి.కాత్యాయని, తెలుగు లెక్చరర్, శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల, విజయవాడ.

సొబగు లొలుకు శోభకతు

శిశిరం" చేదు" జ్ఞాపకాల మోడైతే
వసంతం వలపు వన్నెల "తీయదనం".
వేకువ జామున వీచే
"వగరు" కలసిన వేప పూల పరిమళం.

మామిడి పూత మెరుపు ఎరుపులో
" పులుపు" పసిడిదనం.
చిటపటలాడే చీమ పచ్చి మిరప"
చిలిపిదనం .

నేను రుచులందించే రాణినని
గర్వించే లావణ్యవతి" లవణం."
అన్ని రుచులు కలిసిన
అందమైన అనుభూతి ఈ ఉగాది .

"ఉ"న్నత స్థితి ని చేరమంటూ
"గా"రుఢము వోలె పుటము దిద్దుకుంటూ
"ది"నదిన ప్రవర్ధ మానమై
శోభిల్లమని దీవిస్తూ

ఈ ఉగాది అంతా
జగమంతా నందన వనమై
సుమ బాలయై "శోభ కతు "
సొబగు లొలుకుతూ విచ్చేసింది.
నూత్న సంవత్సర కన్యక కు
స్వాగతం పలుకుతూ.....

- మంచాల శ్రీలక్ష్మీ (మైత్రి), రాజపూడి

వేచిన వసంత పూదోట

శోభకృత్ నామ తెలుగు
సంవత్సరానికి స్వాగతం
మావి చిగురుల-వేప పూతలతో
కోయిలకు కమ్మని విందుకు
వేచిన వసంత పూదోట
షడ్రుచులు సమ్మేళనం ఉగాది.
పచ్చడి వాసనను ప్రపంచానికి
పరిచయం చేయాలని కంకణం
గండు కోయిల గుండెకు
దండుగా నిలుద్దాం
పచ్చడి ఓ వైపు-కోయిల గొంతు
మరో వైపు
మధ్యలో పంచాంగ శ్రవణం
ఈ శోభకత్ నామ తెలుగు
సంవత్సరం
గుప్పెడంత మనసుకి-ఉప్పె
నంత ఆనందాన్ని, సంతోషాన్ని
జీవితంలో -కొండంత ధైర్యాన్ని
వసంత శోభను ఉగాది
ఉషస్సులు మోసుకురావాలని
ఆశిస్తూ..

లింగనబోయిన. హనుమంతరావు విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్-మల్కాపురం, జగ్గయ్యపేట మండలం, చరవాణి : 9010710201.

పోషక విలువలతో ఆహారం అందించటమే లక్ష్యం : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

సరైన పోషకాలు లభించినప్పుడు పిల్లల్లో మానసిక ఎదుగుదలతో పాటు జ్ఞాపకశక్తి పెంపొంది బాగా చదవడానికి దోహదం చేస్తుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌భాష పేర్కొన్నారు. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి జగనన్న గోరుముద్ద



రాగి జావ పంపిణీని ప్రారంభిస్తున్న కలెక్టర్ పి.రంజిత్‌భాష



గన్నవరం మండలంలో



ఉంగుటూరు మండలంలో

పథకంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు రాగిజావ అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించగా, ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, ఆర్టీసీ రీజనల్ చైర్ పర్సన్ తాతినేని పద్మావతి, నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ తంటిపూడి కవిత పాల్గొని విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద పథకంలో ప్రతి రోజూ పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలతో పాటు ఈ రోజు నుండి రాగిజావను కూడా చేరుస్తున్నట్లు తెలిపారు. ఐరన్, కాల్షియం వంటి పోషకాలు అందించుటకు రోజుకోరకమైన మెనూతో పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్న విషయం గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా 1365 పాఠశాలల్లో 1,03,727 మంది విద్యార్థులు లబ్ది పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ తాహేరా సుల్తానా, ఐసీడీఎస్ పీడీ ఎస్. సువర్ణ, డిఎంఅండ్ హెచ్ డా.గీతాబాయి, డిఆర్ డిఏ పీడీ పిఎస్ఆర్.ప్రసాద్, ఎంఈఓ దుర్గాప్రసాద్, స్థానిక కార్పొరేటర్ సతీష్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. **కోడూరు :** జగనన్న గోరుముద్దలో భాగంగా స్వతంత్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మండల ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, జెడ్పీటీసీ వై వి సత్యనారాయణ, పిఎసిఎస్ అధ్యక్షులు పరిశే మాధవరావు,ఎంఈఓ టీవీ ఎం రామదాసు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ గల్లా శ్రీనివాసరావు ,ఎంపీటీసీ సభ్యులు తిమ్మన వెంకట నాంచారయ్య, ఎంపీడీవో పాండురంగారావు ,కే నారాయణ రావు, పంచాయతీ కార్యదర్శి వై సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు,ఏవి రమణ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **గన్నవరం :** దావాజీగూడెం గ్రామంలో ఎంపిపి స్కూల్‌లో బుద్ధవరం సిపిఎం సర్పంచ్ బడుగు బాలమ్మ ప్రారంభించారు. హెచ్‌ఎం నవ భారతి, సచివాలయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు. **ఉంగుటూరు :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపిడిఒ జి.ఎస్.వి శేషగిరిరావు గోరుముద్దను ప్రారంభించారు. సర్పంచ్ కె.వర ప్రసాద్, శ్రీ కె.దుర్గాబాబు, రాష్ట్ర పరిశీలకులు ఎ.ప్రభాకరరావు, ప్రధానోపాధ్యాయులు, జి.వెంకటేశ్వరరావు , ఎం.ఇ.ఓ , పాఠశాల ఉపాధ్యాయులు యు.శ్రీనివాస్ పాఠశాల కో ఆప్షన్ మెంబర్ ఎన్.కవిత, సిఆర్‌పి పాల్గొన్నారు. **హనుమాన్ జంక్షన్(గన్నవరం) :** బాపులపాడు మండలం వీరవల్లీ జడ్పీ హైస్కూల్లో జగనన్న గోరుముద్దను సర్పంచ్ పిల్లా అనిత రామారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నిర్మల, ఎస్ఎంసి చైర్ పర్సన్ మద్ది రావమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. గన్నవరం జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని నిమ్మగడ్డ రవీంద్ర భవాని అధ్యక్షతన గన్నవరం జడ్.పి.టి.సి ఎలిజబెత్ రాణీ, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ నిడమర్తి రామారావు చేతులమీదుగా ప్రారంభించారు.

పరిహారం వెంటనే అందించాలి : కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం మండలం ఎస్.ఎన్ గొల్లపాలెం, సీతారాంపురం గ్రామాల లో ఇటీవల కురిసిన అకాల వర్షాలకి నీట మునిగి దెబ్బతిన్న మినుము పంటలను మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం పరిశీలించారు. అకాల వర్షానికి తీవ్రంగా నష్టపోయిన వేరుశెనగ, మినుము పంట రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కురిసిన వర్షాలతో మచిలీపట్నం మండలంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని, పంట పెట్టుబడి ఎకరానికి రూ.35 వేలు ఖర్చు అవుతుందని పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చే సరికి రైతుకు కన్నీరు మిగిల్చాయన్నారు. తీర ప్రాంతాల్లో మెట్ట ప్రాంతాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బందరు మండలంలో ఐదువేల ఎకరాల్లో పంట తడిచిపోయిందన్నారు. మూడు రోజులు గడిచిన ఇప్పటివరకు ఏ అధికారి పట్టించుకోలేదని అన్నారు. కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, కుంచె నాని, తలారి సోమశేఖర్, బసవయ్య, వక్కపట్ల శ్రీనివాసరావు, సురేష్, రాంబాబు, ఆల్లమాధవ్, సీతారాంపురం ఎస్.ఎన్ గొల్లపాలెం రైతులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిపిఎం నాయకుడు మోహనరావు మృతి

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఉయ్యూరు మండలం కాటూరు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ కాటూరి మోహనరావు (63) మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన సతీమణి గతంలోనే చనిపోయారు. ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మోహనరావు భౌతికకాయాన్ని ఎపి కౌలు రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు, సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోసూరు శివ నాగేంద్ర, వీరమాచినేని జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు పవన్ కుమార్, ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి.రాజేష్, తోట్లవల్లూరు పార్టీ కార్యదర్శి శీలం ప్రకాశరావు,గ్రామ పార్టీ కార్యదర్శి కొడాలి మోహన్‌రావు, గ్రామ నాయకులు అన్నే సుబ్బారావు, అల్లూరి రామచంద్రరావు, సజ్జ బాలగంగాధర్, నిమ్మాది గోపాల్, రూరల్ నాయకులు ఆకవరపు తిరుపతయ్య, సన్నీ బాబు తదితరులు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. గుండెపోటుతో మృతి చెందారు. మోహనరావు భౌతిక కాయంపై సిపిఎం పతాకాన్ని ఉంచి ఘనంగా నివాళు లర్పించారు. అంతిమయాత్రలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

మోపిదేవి : అకాల వర్షాలతో వరి, మినుము పంటలతో పాటుగా వాణిజ్య పంటలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లిందని, కానీ వారి గురించి ప్రభుత్వం పట్టించుకువడం లేదని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ విమర్శించారు. మంగళవారం మోపిదేవి మండలంలోని కోసురువారిపాలెం గ్రామంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన పొలాలను పరిశీలించి, రైతులతో చర్చించారు. వర్షాలకు దెబ్బతిన్న టమాటా పంటను బుద్ధప్రసాద్ కి చూపించి పలువురు రైతులు తమ గోడును విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, మోపిదేవి మండల అధ్యక్షులు నడకుదిటి జనార్దన్, రావి రత్నగిరి, తెలుగుదేశం పార్టీ నేతలు, రైతులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం : సిడిపిఒ

మొవ్వ : రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలను వినియోగించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని మొవ్వ ఐసిడిఎస్ సిడిపిఓ పి.భానుమతి అన్నారు. మంగళవారం స్దానిక జెజె నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ పథకం పోషన్ పఖ్వాడా కార్యక్రమంలో బాగంగా మహిళలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మొవ్వ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, పాలకవర్గ సభ్యులు మౌనిక ,సూపర్వైజర్ సలీమున్నీసా,సిబ్బంది బి.ఝాన్సీ, కె.మల్లి ,జి.లక్ష్మీ,ఎన్ .నాగమల్లేశ్వరి ,జి.ఎన్ గోపి తదితరులతో పాటు పలువురు స్దానిక మహిళలు పాల్గొన్నారు.

బండి రామకృష్ణ ఆర్థిక చేయూత

మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం వాడపాలెం గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయి కట్టు బట్టలతో నిరాశ్రయులైన బండి సుధాకర్ కుటుంబానికి జన సైనికుల సహకారంతో జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకష్ణ మంగళవారం రూ.40 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబమని ప్రభుత్వం వెంటనే పక్కా ఇంటి నిర్మాణం చేపట్టి బాధితుల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు నగర అధ్యక్షుడు గడ్డం రాజు, జిల్లా ఉపాధ్యక్షులువంపుగడవల చౌదరి, జనసేన పార్టీ నాయకులు కొరియర్ శీను, రామకష్ణ ,కూనపరెడ్డి ప్రసాద్, చక్రి, మణి బాబు,చంటి,శ్రీను కొండమేస్త్రీ,మురళి,రాజేష్,కష్ణ,వంశీ,సత్తిబాబు, రాం జ్యోతి జనసేన పార్టీ మండల పట్టణ నాయకులు రైతులు పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

కలెక్టరేట్ (కృష్ణా) : న్యాయవాది భగవాన్ తన కుమార్తె లైంగిక వేధింపులకు గురవుతున్నట్లు ఫిర్యాదు చేస్తే, భవానీపురం పోలీసులు ఫిర్యాదు రిజిస్టర్ చేయకుండా, తిరిగి ఎదురు కేసు నమోదు చేయడాన్ని ఖండిస్తూ మచిలీపట్నం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మచిలీపట్నం న్యాయవాదులు విధులు బహిష్కరించి, నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, పుప్పాల ప్రసాద్ మాట్లాడుతూ మా తోటి సహ న్యాయవాది విజయవాడ బార్ అసోసియేషన్ సభ్యులు భగవాన్ 10 సంవత్సరాల కుమార్తె ఒక పార్కులో ఆడుకుంటుండగా ఒక వ్యక్తి ఆ పాపను లైంగికంగా వేధించాడన్నారు. సంబంధిత పోలీసు స్టేషను కు వెళ్లి ఆ వ్యక్తిపై రిపోర్ట్ ఇచ్చి కేసు రిజిస్టర్ చేయమని అడిగితే చేయకుండా రెండు గంటలసేపు పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టడం దారుణమన్నారు.

పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

సమాచార హక్కు చట్టం ప్రచార సమితి, అమరావతి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో వృద్ధులు, అనాథలు, వికలాంగులకు భోజనం ప్యాకెట్లు అందజేశారు. చేయూత ఫౌండేషన్ సహకారంతో జంక్షన్ నాలుగు రోడ్లు వెంబడి ఈ నిరాశ్రయులకు ఈ వితరణ చేశారు. టాక్ టు టాక్ సెల్ పాయింట్ అధినేత పత్తిపాటి ఏసుపాదం, కాంట్రాక్టర్ కట్టా వాసు కుమార్, ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోటా సురేష్, రాష్ట్ర కార్యదర్శి షేక్ కరీం భాష, జిల్లా కన్వీనర్ తిరుమలశెట్టి రవి, మండల కమిటీ కన్వీనర్ కాలి కిరణ్ బాబు, సభ్యులు నూకల శ్రీకాంత్, కాంపాటీ ప్రసాద్, అబ్దుల్ రహంతుల్లా, ఆకుల రాము, అవిర్నేని జ్ఞాన ప్రకాష్(వీరయ్య), నలగామ రాజు, రాజహంస మస్తాన్, షేక్ ఆబిద్ బాషా, వడ్డీ నవీన్ పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే జరిమానా తప్పబోదని గుడ్లవల్లేరు ఎస్ఐ వి ఎసేబు ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. గుడ్లవల్లేరులో రోడ్డు ప్రమాదాల భద్రతపై మంగళవారం మండల ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో డ్రైవరు రికార్డులు తప్పనిసరిగా ఉండాలని, నిబంధనలు అతిక్రమించిఆటోలో ప్రయాణికులను ఎక్కించుకోకూడదని హెచ్చరించారు.

స్వామివారిని దర్శించుకున్న సినీ నటుడు సుమన్

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవిలోని శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారిని ప్రముఖ సినీ నటుడు సుమన్ దర్శించుకున్నారు. మంగళవారం ఆలయానికి వచ్చిన ఆయన తొలుత నాగ పుట్టలో పాలు పోసి అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఏసి చక్రధర్‌రావు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదం అందజేసి సత్కరించారు. చల్లపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి కళ్యాణి, వైసిపి నాయకులు రాజులపాటి శివప్రసాద్ దంపతులు సుమన్‌ను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

'నాయీ బ్రాహ్మణులకు అండగా జగన్'

ప్రజాశక్తి-మోపిదేవి

కనీస వేతనం అడిగిన నాయీ బ్రాహ్మణులను తోకలు కత్తిరిస్తానని చంద్రబాబు అంటే, వైఎస్ జగన్మోహనరెడ్డి అదే నాయీ బ్రాహ్మణుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కనీస వేతనం రూ.20వేలు పెంచారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మోపిదేవి కేశఖండనశాల నాయీ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కేశఖండనశాల జేఏసీ అధ్యక్షులు గుండుపల్లి రామదాసు, కృష్ణాజిల్లా నాయీ బ్రాహ్మణ డైరెక్టర్ మల్కాపురం కనకారావు, జేఎసి అధ్యక్షులు ఆర్‌వి రమణ, జేఎసి కోశాధికారి ఎజిల్ నారాయణ ఆధ్వర్యంలో మోపిదేవి దేవస్థానం ఎదుట సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కేశఖండనశాల జేఏసీ గౌరవ అధ్యక్షులు గుంటుపల్లి రామదాసు, జిల్లా నాయకులు మల్కాపురం కనకారావు, వైసీపీ రీజనల్ ఇంచార్జి కడవకొల్లు నరసింహారావు మాట్లాడారు.

100 మంది విద్యార్థులకు స్టీలు ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని వడ్లమన్నాడు జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం నిమిత్తం విద్యార్థి విద్యార్థులకు 100 స్టీల్ ప్లేట్లు, గ్లాసులను మంగళవారం అందజేశారు. భారతమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కుమారుడు వీర వెంకట దుర్గాప్రసాద్, మనుమడు, గ్రామ ఎంపీటీసీ మండల దిలీప్ కుమార్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్నేరు ప్రభాకరరావు, విద్యా కమిటీ చైర్మన్ గరికపాటి వెంకటేశ్వరరావు, హెచ్‌ఎం నాగేశ్వరరావు, సిఆర్‌పి పడమటి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మినుము రైతులను ఆదుకోవాలి : జనసేన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలని జనసేన మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ కోరారు. మంగళవారం బందరు మండల గ్రామీణ ప్రాంతాల్లో నష్టపోయిన మినుము రైతుల పొలాలను పరామర్శించి పంట నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. సర్పంచులు గళ్ళతిమోతి, బొమ్మసాని నరేష్, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, జిల్లా ఉపాధ్యక్షులు వంపుగడవల చౌదరి, జనసేన పార్టీ

గ్రామ పంచాయతీ కార్యాలయం - చిలుకూరు

ఇబ్రహీంపట్నం మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 04/2022 **తేదీ: 15.03.2023**

ఎన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, చిలుకూరు గ్రామపంచాయతీ నందు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ దాఖలా ఐటమ్‌లకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ఈ గ్రామపంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని ది.27-03-2023వ తేదీ సోమవారం మధ్యాహ్నం 12-00 గం.ల వరకు సీల్డు టెండర్లు కోరబడి, అదేరోజు మధ్యాహ్నం 12.30 గం.లకు అప్పటికి హాజరుగా వున్న టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. సదరు టెండర్లు చేయబోవు వారు నిర్ణీత టెండరు ధరావత్తు చెల్లించి టెండరు దరఖాస్తు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు. ఇతర వివరములు, షరతులు కార్యాలయపు పనివేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	చిలుకూరు గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణకు-2 మంది, సప్లయి చేయవలసిన నీటి సరఫరా నిర్వహణకు-1 మంది, వీధి విద్యుత్ దీపముల రిపేరు పనులకు-1 మంది వెరశి మొత్తం-4 మందిని సప్లయ్ చేయవలసి వున్నది.	1-4-2023 నుండి 31-3-2024 వరకు ఒక సంవత్సర కాలము	రూ.1000/-

నోట్ : 1) ఈ గ్రామపంచాయతీచే నిర్ణయించిన షరతులకు లోబడి మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను.
2) లేబరు యాక్టు ప్రకారం కనీస వేతనమునకు తక్కువగా టెండరు వేయరాదు.
3) స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
4) కాంట్రాక్టు లేబరునకు కొబ్బరినూనె, పాదరక్షలు, దుస్తులు టెండరుదారు భరించవలెను.

సం|| పి.అనిల్‌కుమార్,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, చిలుకూరు

గ్రామపంచాయతీ కార్యాలయం, మర్రిపాలెం

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2023 **తేది : 21-3-2023**

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, మర్రిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2023-24 సం||నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 25-03-2023వ తేదీ ఉదయం 11.00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంక్ ఆపరేటర్ పనుల నిర్వహణ	01-04-2023 నుండి 31-03-2024 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపముల రిపేరు పనుల నిర్వహణ	"	"

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

సం|| ××××××
పంచాయతీ కార్యదర్శి, మర్రిపాలెం

గ్రామపంచాయతీ కార్యాలయం, గుల్లలమోద

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2023 **తేది : 21-3-2023**

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, గుల్లలమోద గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2023-24 సం||నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 25-03-2023వ తేదీ ఉదయం 10.30 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 11.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య పని మరియు ఆఫీసు పనిచేయుటకు ఒక వ్యక్తి	01-04-2023 నుండి 31-03-2024 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.
3) టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
4) పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం|| మేడా బసవమ్మ
సర్పంచ్
గ్రామపంచాయతీ, గుల్లలమోద

సం|| కె.ఆదిశేషు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, గుల్లలమోద

గ్రామపంచాయతీ కార్యాలయం, పెదకమ్మవారిపాలెం

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2023 **తేది : 21-3-2023**

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, పెదకమ్మవారిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2023-24 సం||నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 25-03-2023వ తేదీ ఉదయం 10.30 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 12.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య పని మరియు ఆఫీసు పనిచేయుటకు ఒక వ్యక్తి	01-04-2023 నుండి 31-03-2024 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.
3) టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
4) పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం|| తలశిల అర్జునరావు
సర్పంచ్
గ్రామపంచాయతీ, పెదకమ్మవారిపాలెం

సం|| కె.ఆదిశేషు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, పెదకమ్మవారిపాలెం

మొదటిపేజీ తరువాయి

మా సమస్యలు పరిష్కరించండి

గ్రామ పంచాయతీ కార్యాలయం - దాములూరు

ఇబ్రహీంపట్నం మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 04/2022 **తేదీ: 15.03.2023**

ఎన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, దాములూరు గ్రామపంచాయతీ నందు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ దాఖలా ఐటమ్‌లకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ఈ గ్రామపంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని ది.27-03-2023వ తేదీ సోమవారం మధ్యాహ్నం 12-00 గం.ల వరకు సీల్డు టెండర్లు కోరబడి, అదేరోజు మధ్యాహ్నం 12.30 గం.లకు అప్పటికి హాజరుగా వున్న టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. సదరు టెండర్లు చేయబోవు వారు నిర్ణీత టెండరు ధరావత్తు చెల్లించి టెండరు దరఖాస్తు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు. ఇతర వివరములు, షరతులు కార్యాలయపు పనివేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	దాములూరు గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణకు-3 మంది, సప్లయి చేయవలసిన నీటి సరఫరా నిర్వహణకు-2 మంది, వీధి విద్యుత్ దీపముల రిపేరు పనులకు-1 మంది వెరశి మొత్తం-6 మందిని సప్లయ్ చేయవలసి వున్నది.	1-4-2023 నుండి 31-3-2024 వరకు ఒక సంవత్సర కాలము	రూ.1000/-

నోట్ : 1) ఈ గ్రామపంచాయతీచే నిర్ణయించిన షరతులకు లోబడి మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను.
2) లేబరు యాక్టు ప్రకారం కనీస వేతనమునకు తక్కువగా టెండరు వేయరాదు.
3) స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
4) కాంట్రాక్టు లేబరునకు కొబ్బరినూనె, పాదరక్షలు, దుస్తులు టెండరుదారు భరించవలెను.

సం|| పి.అనిల్‌కుమార్,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, దాములూరు

గ్రామపంచాయతీ కార్యాలయం, ఏటిమొగ

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2023 **తేది : 21-3-2023**

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, ఏటిమొగ గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2023-24 సం||నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 27-03-2023వ తేదీ ఉదయం 10.30 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 1.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య పని మరియు ఆఫీసు పనిచేయుటకు ఒక వ్యక్తి	01-04-2023 నుండి 31-03-2024 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపములు రిపేరు చేయుటకు ఒక వ్యక్తి	"	"

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.
3) టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
4) పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం|| నాయుడు ఉమాదేవి
సర్పంచ్
గ్రామపంచాయతీ, ఏటిమొగ

సం|| కె.ఆదిశేషు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, ఏటిమొగ

గ్రామపంచాయతీ కార్యాలయం, రేమాలవారిపాలెం

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2023 **తేది : 21-3-2023**

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, రేమాలవారిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2023-24 సం||నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 25-03-2023వ తేదీ ఉదయం 11.00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంక్ ఆపరేటర్ పనుల నిర్వహణ	01-04-2023 నుండి 31-03-2024 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపములు రిపేరు పనుల నిర్వహణ	"	"
3.	పంచాయతీ స్వీపరు	"	"

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

సం||×××××××
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, రేమాలవారిపాలెం

గ్రామపంచాయతీ కార్యాలయం, టి.కొత్తపాలెం

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2023 **తేది : 21-3-2023**

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, టి.కొత్తపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2023-24 సం||నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 25-03-2023వ తేదీ ఉదయం 11.00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంక్ ఆపరేటర్ పనుల నిర్వహణ -2 ఇద్దరు వ్యక్తులు	01-04-2023 నుండి 31-03-2024 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపములు రిపేరు పనుల నిర్వహణ	"	"

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

సం||×××××××
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, టి.కొత్తపాలెం

కె.గోపాల్, ఇవి నారాయణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, ప్రజా మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఇ.విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆశా ఉద్యోగులు మంగళవారంనాడు కదంతొక్కారు. రాష్ట్రప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోగా, శాంతియుతంగా ఆందోళనకు పిలుపునిస్తే మహిళలను కూడా చూడకుండా అర్ధరాత్రిళ్లు గృహనిర్బంధం చేయటంపై వారు తీవ్రస్థాయిలో మండపడ్డారు. సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖా కార్యాలయాల వద్ద శాంతి యుత ధర్నాలకు పిలుపునిస్తే ప్రభుత్వం పోలీసులతో అర్ధరాత్రి అక్రమంగా అరెస్టులు చేయించడం ఏమిటని ఆశా వర్కర్స్ యూనియన్ కృష్ణాజిల్లా నాయకులు, సిఐటియు జిల్లా నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం తీరు మారకుంటే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఆశావర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలనీ, ఆశాలకు సంబంధంలేని మరి ఏ ఇతర పనులు చేయించరాదన్నారు. ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ ప్రధాన కార్యదర్శి పి.ధనశ్రీ, అధ్యక్షురాలు జి.చిట్టి కుమారి, సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి మాట్లాడుతూ ప్రభుత్వంలో పార్టీ జెండాలు మారిన స్కీం వర్కర్ల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. సంస్కరణల పుణ్యమా అని ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు భర్తీ చేయకుండా అధికార పార్టీలు కాలం నెట్టుకొస్తున్నయని విమర్శించారు. ఇప్పుడు కొత్తగా సచివాలయలతో ప్రతి శాఖను మ్యాపింగ్ చేయడం వెనుక ప్రభుత్వ దురుద్దేశ్యం బయట పడిందన్నారు. ఖాళీలు భర్తీ చేయకుండా ఇదొక ఎత్తుగడ అన్నారు. ఇలా అయితే చదువుకున్న యువత అంతా ఎక్కడకి వెళ్లాలని ప్రశ్నించారు. సచివాలయాలకు ఆశాలను మ్యాపింగ్ చేసే క్రమంలో పట్టణ ప్రాంతంలో ఎన్ హెచ్ ఎం నిబంధనలకు విరుద్ధంగా 3000 నుండి 5000 జనాభాకు కేటాయించడంతో పనిభారం పెరిగిందన్నారు. రకరకాల సర్వేల పేరుతో సంవత్సరానికి 30 రికార్డులు వరకు రాయిస్తున్నారన్నారు. ఈ రికార్డుల నిర్వహణకు అయ్యే ఖర్చంతా ఆశా వర్కర్లే భరించాల్సి వస్తోందన్నారు. వచ్చే అరకొర వేతనాలతో ఇన్ని ఖర్చులు ఎలా భరించాలని ప్రశ్నించారు. సంఘ ఉపాధ్యక్షురాలు వి.స్వరూప రాణి మాట్లాడుతూ శాంతి యుత ధర్నాకు పిలుపునిస్తే ప్రభుత్వం అర్ధరాత్రి పూట అరెస్టులు చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ధర్నాకు వచ్చిన తర్వాత అరెస్టు చేసేదన్నారు. ఈ ప్రభుత్వం ధర్నాకు రాకుండానే ఇంటి వద్ద ముందస్తు అరెస్టులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇలాంటి చర్యలు మానుకోకపోతే రాబోయే కాలంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని లేదంటే రానున్న రోజుల్లో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు నాయకులు బురా సుబ్రహ్మణ్యం, సి హెచ్ జయరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాలరావు సంఘీభావం తెలిపారు. ఈ ధర్నాలో ఆశ కార్యకర్తల సంఘం కోశాధికారి వి.కిరణ్మయి, కార్యవర్గ సభ్యులు చందన లక్ష్మి, ఎం.సరోజ, ఎస్.వెంకటలక్ష్మి, జిల్లా నలూ ములల నుండి పెద్ద ఎత్తున ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతాభాయికి పత్రాన్ని అందజేశారు.

నేడు పంచాంగ శ్రవణం

గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధి గాంచిన వేమవరం శ్రీ కొండాలమ్మ అమ్మవారి సన్నిధిలో బుధవారం పంచాంగ శ్రవణం నిర్వహించనున్నట్లు కార్య నిర్వహణ అధికారి కె.సురేష్ బాబు తెలిపారు. శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది సందర్భంగా అమ్మవారి అనివేటి మండపంలో బ్రహ్మశ్రీ జెపివిఎన్ శర్మచే ఉదయం 10 గంటల నుండి పంచాంగ శ్రవణం నిర్వహించనున్నట్లు తెలిపారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, ఎదురుమొండి

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2023 **తేది : 21-3-2023**

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, ఎదురుమొండి గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2023-24 సం॥నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 25-03-2023వ తేదీ ఉదయం 10.30 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 12.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య పని మరియు ఆఫీసు పనిచేయుటకు ఒక వ్యక్తి	01-04-2023 నుండి 31-03-2024 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపములు రిపేరు చేయుటకు ఒక వ్యక్తి	॥	॥

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.
3) టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
4) పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ కన్నా సుధాకీర్తన
సర్పంచ్
గ్రామపంచాయతీ,ఎదురుమొండి

సం॥ కె.ఆదిశేషు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, ఎదురుమొండి

గ్రామపంచాయతీ కార్యాలయం, తలగడదీవి

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2023 **తేది : 21-3-2023**

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, తలగడదీవి గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2023-24 సం॥నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 25-03-2023వ తేదీ ఉదయం 11.00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంక్ ఆపరేటర్ పనుల నిర్వహణ	01-04-2023 నుండి 31-03-2024 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపములు రిపేరు పనుల నిర్వహణ	॥	॥

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

సం॥×××××××
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, తలగడదీవి

గ్రామ పంచాయతీ కార్యాలయం - కాచవరం

ఇబ్రహీంపట్నం మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 04/2022 **తేదీ: 15.03.2023**

ఎన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, కాచవరం గ్రామపంచాయతీ నందు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ దాఖలా ఐటమ్‌లకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ఈ గ్రామపంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని ది.27-03-2023వ తేదీ సోమవారం మధ్యాహ్నం 12-00 గం.ల వరకు సీల్డు టెండర్లు కోరబడి, అదేరోజు మధ్యాహ్నం 12.30 గం.లకు అప్పటికి హాజరుగా వున్న టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. సదరు టెండర్లు చేయబోవు వారు నిర్ణీత టెండరు ధరావత్తు చెల్లించి టెండరు దరఖాస్తు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు. ఇతర వివరములు, షరతులు కార్యాలయపు పనివేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	కాచవరం గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణకు-4 మంది, సప్లయి చేయవలసిన నీటి సరఫరా నిర్వహణకు-4 మంది, వీధి విద్యుత్ దీపముల రిపేరు పనులకు-2 మంది వెరశి మొత్తం-10 మందిని సప్లయ్ చేయవలసి వున్నది.	1-4-2023 నుండి 31-3-2024 వరకు ఒక సంవత్సర కాలము	రూ.1000/-

నోట్ : 1) ఈ గ్రామపంచాయతీచే నిర్ణయించిన షరతులకు లోబడి మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను.
2) లేబరు యాక్టు ప్రకారం కనీస వేతనమునకు తక్కువగా టెండరు వేయరాదు.
3) స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
4) కాంట్రాక్టు లేబరునకు కొబ్బరినూనె, పాదరక్షలు, దుస్తులు టెండరుదారు భరించవలెను.

సం॥ పి.అనిల్‌కుమార్,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, కాచవరం

గ్రామపంచాయతీ కార్యాలయం, ఈలచెట్ల దిబ్బ

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2023 **తేది : 21-3-2023**

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, ఈలచెట్ల దిబ్బ గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2023-24 సం॥నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 25-03-2023వ తేదీ ఉదయం 11.00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంక్ ఆపరేటర్ పనుల నిర్వహణ	01-04-2023 నుండి 31-03-2024 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపముల రిపేరు పనుల నిర్వహణ	॥	॥

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

సం॥ ××××××
పంచాయతీ కార్యదర్శి, ఈలచెట్లదిబ్బ

ప్రమాద బీమా పరిహారం చెక్కు అందచేత

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రమాదవశాత్తు మరణించిన హోంగార్డు-619 జె నాగరాజు భార్య వీరమ్మకు గ్రూప్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పాలసీ రూ.10.50 లక్షల చెక్కును మంగళవారం జిల్లా ఎస్పీ పి.జాషువా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో వివిధ ప్రమాదకర పరిస్థితిలో సిబ్బందిని కోల్పోతున్నామన్నారు. పోలీస్ శాఖకు వారి మరణం తీరని లోటన్నారు. ఆ కుటుంబాలకు అండగా పోలీస్ శాఖ ఉంటుందని తెలిపారు. సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించాలని సూచించారు.



చెక్కును అందజేస్తున్న ఎస్‌పి జాషువా

మహారాజశ్రీ మచిలీపట్నం 4వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 90/2022

బిట్వీన్ :
చిల్లిముంత వెంకటేశ్వరరావు ... వాది
మరియు
పామర్తి నాగయ్య అండ్ మరియొకరు... ప్రతివాదులు
టు,
1వ ప్రతివాది : పామర్తి నాగయ్య, తండ్రి : (లేటు) కృష్ణమూర్తి, రిటైర్డ్ ఎల్.ఐ.సి. ఎంప్లాయి, శక్తిగుడి దగ్గర, ఈడేపల్లి, మచిలీపట్నం.
2వ ప్రతివాది : పామర్తి గురునాథం, తండ్రి : (లేటు) కృష్ణమూర్తి, ప్రైవేటు ఎంప్లాయి, శక్తి గుడి దగ్గర, ఈడేపల్లి, మచిలీపట్నం.

పై నెంబరు దావాలో 1 మరియు 2వ ప్రతివాదులకు దావా సమనులు అమలు నిమిత్తం ది. 04-04-2023 న వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదా రోజున పై కోర్టువారి యెదుట ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 04-04-2023

మచిలీపట్నం
ది.21-03-2023

పేర్ని సురేష్‌బాబు
వాది తరఫున అడ్వకేట్
సెల్ : 9346422969

IN THE COURT OF THE HON'BLE IX JR. CIVIL JUDGE, CITY CIVIL COURT AT :: HYDERABAD

O.S.No. 1907 of 2020

Between:
Central Bank of India
.... Petitioner/Plaintiff.
AND
Chevendra Schan & Others
.... Respondents/Defendants

To,
Chevendra Rama Krishna S/o.Vinayak Rao R/o. 21-10-60, Srinagar colony, 1st Lane,Satyanarayanapuram, Vijayawada Urban, Krishna - 52001. A.P.

Please take notice that the plaintiff has filed the above case for recovery of money and the same is coming for your appearance on 21-4-2023, you are hereby directed to appearance before the court either in person or through advocate on **21-4-2023** at about **10-30** a.m. failing which the matter will be decided in your absence as exparte.

//BY THE ORDER OF THE COURT//

V. VIJAYA LAXMI
Advocate
Plot No. 53, New Thirumala Nagar
Almasguda, R.R.Dist.
Cell : 8096833836

నేడు ఉగాది వేడుకలు : డిఆర్‌ఒ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు శుభకృత్ నామ సంవత్సర ఉగాది వేడుకలు జిల్లా యంత్రాంగం, దేవాదాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9 గం.లకు బచ్చుపేట శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయం ఎదురుగా గల కళ్యాణ మండపంలో జరుగుతాయని డిఆర్వో



పరిశీలిస్తున్న డిఆర్‌ఒ వెంకటేశ్వర్లు

ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందుకోసం చేస్తున్న ఏర్పాట్లు మంగళవారం డిఆర్వో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ముఖ్య అతిథిగా హాజరుకానున్నారన్నారు. నాదస్వరం, పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం, అర్చకులకు సత్కారం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. జిల్లా దేవాదాయ అధికారి జి.హరినాధబాబు డిఆర్వోతో ఉన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, గొట్టుముక్కల

కంచికచర్ల మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

టెండరు ప్రకటన

కంచికచర్ల మండలం, గొట్టుముక్కల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ దిగువ షెడ్యూల్ దాఖలా పనులు చేయుటకు గానూ కాంట్రాక్ట్ ఏజెన్సీ పద్ధతిపై సీల్డు టెండర్లను ది. 25-03-2023వ తేదీన ఉదయం 11-00 గం.లకు ఈ దిగువ పనులు చేయుటకు పంచాయతీ కార్యదర్శిచే గాని లేక వారి అనుమతి పొందబడిన వారిచేగానీ తీసుకొనబడి అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో మధ్యాహం 12.00 గం.లకు తెరువబడును. మిగతా విషయములు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా-2 (ఇద్దరు)	01-04-2023 నుండి 31-03-2024 వరకు	రూ.1,000/-
2.	వీధి దీపములు నిర్వహణ-2 (ఇద్దరు)		
3.	పారిశుధ్య నిర్వహణ-2 (ఇద్దరు)		

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3) టెండర్లు స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణం లేకుండా రద్దు చేయు అధికారము గ్రామపంచాయతీకి కలదు.

సం॥ వి.సుబ్రహ్మణ్యం,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, గొట్టుముక్కల

గ్రామపంచాయతీ కార్యాలయం, పెండ్యాల

కంచికచర్ల మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

టెండరు ప్రకటన

కంచికచర్ల మండలం, పెండ్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ దిగువ షెడ్యూల్ దాఖలా పనులు చేయుటకు గానూ కాంట్రాక్ట్ ఏజెన్సీ పద్ధతిపై సీల్డు టెండర్లను ది. 28-03-2023వ తేదీన ఉదయం 11-00 గం.లకు ఈ దిగువ పనులు చేయుటకు పంచాయతీ కార్యదర్శిచే గాని లేక వారి అనుమతి పొందబడిన వారిచేగానీ తీసుకొనబడి అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో మధ్యాహం 12.00 గం.లకు తెరువబడును. మిగతా విషయములు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా-3 (ముగ్గురు)	01-04-2023 నుండి 31-03-2024 వరకు	రూ.1,000/-
2.	వీధి దీపములు నిర్వహణ-2 (ఇద్దరు)		
3.	పారిశుధ్య నిర్వహణ-2 (ఇద్దరు)		

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3) టెండర్లు స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణం లేకుండా రద్దు చేయు అధికారము గ్రామపంచాయతీకి కలదు.

సం॥ వి.సుబ్రహ్మణ్యం,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, పెండ్యాల

గ్రామపంచాయతీ కార్యాలయం, మొగులూరు

కంచికచర్ల మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

టెండరు ప్రకటన

కంచికచర్ల మండలం, మొగులూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ దిగువ షెడ్యూల్ దాఖలా పనులు చేయుటకు గానూ కాంట్రాక్ట్ ఏజెన్సీ పద్ధతిపై సీల్డు టెండర్లను ది. 27-03-2023వ తేదీన ఉదయం 11-00 గం.లకు ఈ దిగువ పనులు చేయుటకు పంచాయతీ కార్యదర్శిచే గాని లేక వారి అనుమతి పొందబడిన వారిచేగానీ తీసుకొనబడి అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో మధ్యాహం 12.00 గం.లకు తెరువబడును. మిగతా విషయములు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా-2 (ఇద్దరు)	01-04-2023 నుండి 31-03-2024 వరకు	రూ.1,000/-
2.	వీధి దీపములు నిర్వహణ-2 (ఇద్దరు)		
3.	పారిశుధ్య నిర్వహణ-2 (ఇద్దరు)		

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3) టెండర్లు స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణం లేకుండా రద్దు చేయు అధికారము గ్రామపంచాయతీకి కలదు.

సం॥ వి.సుబ్రహ్మణ్యం,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, మొగులూరు

చలో ఢిల్లీని విజయవంతం చేయండి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రియల్ 5, 6 తేదీలలో ఢిల్లీలో జరుగనున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రదాన కార్యదర్శి ఎన్.సి.హెచ్.శ్రీనివాస్ అన్నారు. చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం చినవంతెన వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా లక్షలాది మంది రైతులు, కార్మికులు, గల్లీ నుండి ఢిల్లీ దాకా కదలాలన్నారు. 4 లేబర్ కోడ్డు కార్మికులకు ఏమాత్రం ఉపయోగం లేని వాటిని రద్దు చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని సామాన్య ప్రజలపై పెనుభారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎనమల ఏడుకొండలు అధ్యక్షత వహించగా, నగర అధ్యక్షులు వి.బి.రాజు, నగర నాయకులు గురుమూర్తి, 12, 13, 14 డివిజన్ బాధ్యులు డి.రవీంద్ర, వై.యల్లారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-భవానీపురం: కార్మికుల సమస్యలపై ఏప్రిల్ 5వ తేదీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని హమాలీ రాష్ట్ర ఫెడరేషన్ కన్వీనర్ కె. ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం భవానీపురం ఐరన్ మార్కెట్‌లో ముఠా కార్మికుల (సిఐటియు) జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు



మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విధానల వల్ల కార్మికులకు అన్యాయం జరుగుతోందన్నారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కేందుకు ప్రదాని మోడీ నాలుగు కార్మిక చట్టాలను అమలు చేసేందుకు చూస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాఠా కార్మిక సంఘం నాయకులు ఎం.సీతారాములు, ఇ.వి.నారాయణ, అంజిరెడ్డి, శ్రీను, వెంకటేశ్వర్లు, ఏడుకొండలు పాల్గొన్నారు.

వంతెన నిర్మించాలని మంత్రికి వినతి



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: యనమలకుదురు లాకులు సెంటర్ వద్ద అసంపూర్తిగా ఆగిపోయిన వంతెన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని కోరుతూ వంతెన సాధణ సమితి ఐక్య వేదిక నాయకులు షేక్ మస్తాన్, పాతాల లక్ష్మీ, శాసన మండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావులు జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంట్రాక్టర్‌కు ఇవ్వాల్సిన అమౌంట్ ఫైనాన్స్ డిపార్టుమెంట్‌కి ఫైలు పూర్తిచేసి పంపించామని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు విడుదలయ్యే విధ:గా చూస్తానని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సాధన సమితి సభ్యులు మోపిదేవి గందాధర్, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

దుర్గగుడి దుకాణదారుల నిరసన



ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గమ్మ దర్శనానికి వచ్చే యాత్రికులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఆక్రమణదారులను వదిలిపెట్టి కనకదుర్గా నగర్‌లో షాపుల కోసం లక్షల రూపాయలు అద్దె చెల్లించే తమను వేధింపులకు గురి చేయడం తగదంటూ దుకాణదారులు షాపులు మూసివేసి దుర్గగుడి అధికారుల తీరుపై నిరసన తెలిపారు. అనంతరం దుకాణదారులు మాట్లాడుతూ అర్జున వీధిలోని దుర్గగుడి స్థలంతో పాటు కనకదుర్గానగర్ చుట్టూ ఆక్రమణలు ఎక్కువయ్యాయని, దీంతో దేవాలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని అధికారులు, లక్షలు అద్దె చెల్లిస్తున్న తమను వేధింపులకు గురిచేయటం ఏమిటని ప్రశ్నించారు.

ఘనంగా ఉగాది ఉత్సవాలు

ప్రజాశక్తి-విజయవాడ: నవ్యాంధ్ర రచయితల సంఘం, మల్లెతీగ సారథ్యంలో మంగళవారం స్థానిక ఠాగూర్ స్మారక గ్రంథాలయం సమావేశ మందిరంలో ప్రపంచ కవితా దినోత్సవంతో పాటు ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వచ్చిన డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఉత్తేజ భరిత ప్రసంగంతో పాటు గజల్స్ ఆలపించి అలరించారు. సరికొండ నరసింహరాజు రచించిన 'వర్ణాలు లేని వాక్యాలు' కవితా సంపుటిని గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు ఆవిష్కరించారు. అలాగే మల్లెతీగ ఉగాది పురస్కారాలను విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు, మందరపు హైమవతి, అమూల్య చందు, డాక్టర్ ఘంటా విజయ్ కుమార్, సరికొండ నరసింహరాజు, శిఖా ఆకాష్, శ్రీమతి రామరాజు లక్ష్మీ శ్రీనివాస్‌లకు అందజేశారు. మల్లెతీగ ఉగాది యువ పురస్కారాన్ని తంగిరాల సోనికి అందజేశారు. మధ్యాహ్నం కవి సమ్మేళనం నిర్వహించారు. కలిమిశ్రీ, యేమినేని వెంకటరమణ, బండికల్లు జమదగ్ని, కుర్రా సురేష్‌బాబు, చొప్పా రాఘవేంద్రశేఖర్‌ల నిర్వహణలో జరిగిన ఈ ఉత్సవాల్లో తొలుత రాయన శ్రీనివాసరావు శిష్య బందం నత్య ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తిపీఠం పీఠాధిపతి కరుమారి దాసు, గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్టు వ్యవస్థాపకుడు ఆర్.ఆర్.గాంధీనాగరాజన్, విమర్శకులు జి.లక్ష్మీనరసయ్య, అరసం ప్రతినిధి అరసవల్లి కృష్ణ, డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, రజితా లహరి పాల్గొన్నారు.



సమయపాలన అమలు కోరుతూ వినతి

ప్రజాశక్తి-విజయవాడ: ఈనెల 21 (మంగళవారం) నుండి ప్రభుత్వ ఉద్యోగులు ఉదయం 10-30 గంటల నుండి సాయంత్రం 5 వరకే వర్కు టూ రూల్ (సమయ పాలన) తప్పకుండా పాటించాలని, ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వానికి గుర్తు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులకు ఎపి జెఎసి అమరావతి పిలుపునిచ్చింది. ఈ ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు, జెసి నుపూర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌రావుకు ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర కార్యవర్గం మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిజెఏసి అమరావతి ఎన్‌టిఆర్ జిల్లా చైర్మన్ దొప్పలపూడి ఈశ్వర్, జిల్లా కార్యదర్శి బత్తిన రామకష్ణ, విజయవాడ డివిజన్ అధ్యక్షులు అప్పారావు పాల్గొన్నారు.

వర్క్‌టు రూల్ అంశంపై...

ఉద్యోగ ఉద్యమ కార్యాచరణలో బాగంగా బుధవారం నుండి వచ్చే నెల ఐదవ తేదీ వరకు వర్క్ టు రూల్ పాటిస్తున్న అంశంపై జిల్లా కలెక్టర్ డిల్లీరావుకు, జిల్లా జాయింట్‌క లెక్టర్ నుపూర్ అజయ్, డిఆర్‌ఒ కె మోహన్‌కుమార్‌కు ఎపి జెఎసి అమరావతి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిజెఎసి అమరావతి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కిషోర్ కుమార్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి, వి.అర్లయ్య, వైస్ చైర్మన్, గ్రామ వార్డ్ సచివాలయం జిల్లా కార్యవర్గ సభ్యులు వైయస్ రావు పాల్గొన్నారు.

హిందూ హైస్కూల్లో ఉగాది వేడుకలు



ప్రజాశక్తి-వన్‌టౌన్: భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను తదుపరి తరాలకు అందించాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని ఎస్.కె.పివివి హిందూ హైస్కూల్స్ కమిటీ అధ్యక్షులు చిట్టూరి ఆనంద రామసుధాకర్ చెప్పారు. వన్‌టౌన్ కొత్తపేటలోని ఎస్.కె పివివి హిందూ హైస్కూల్లో ఉగాది వేడుకలు శాస్త్రోక్తంగా విద్యార్థుల సందడి వాతావరణంలో మంగళవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో భాగంగా తొలుత రాష్ట్ర నంది అవార్డు గ్రహీతలు బాల సరస్వతి, ప్రణీత రెడ్డిల కూచిపూడి నత్యంతో అతిథులకు స్వాగత సుమాంజలి పలికారు. ఈ సందర్భంగా కమిటీ కోశాధికారి గోళ్ళ బాబా విజయ్ కుమార్ చేతుల మీదగా 2022-23 విద్యా సంవత్సరంలో వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉగాది పురస్కారాలు అందించారు. విశేష ప్రతిభతో ఆకట్టుకున్న బాలసరస్వతి, ప్రణీత రెడ్డిలకు కమిటీ తరపున నగదు బహుమతిని పాఠశాల కార్యదర్శి కేఎల్‌వి మోహన్‌రావు అందజేశారు.

క్రాంతిలో అలరించిన ఉగాది సంబరాలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని క్రాంతి హైస్కూల్‌లో ఉగాది సంబరాలు అంబరాన్ని అంటాయి. తెలుగు సంవత్సరాదిని పురష్కరించుకుని విద్యార్థినీ విద్యార్థులు తెలుగు సాంప్రదాయ దుస్తులలో పాఠశాలలో సందడి చేశారు.



తెలుగు సంవత్సరాది చిహ్నమైన షడ్రుచిత శోభితమైన ఉగాది పచ్చడి రుచి చూశారు. ఈ సందర్భంగా ప్రైమరీ తరగతులకు డ్రాయింగ్ పోటీలు హైస్కూల్ విద్యార్థులకు తెలుగు పాటల పోటీలు నిర్వహించారు. ఉగాది సంబరాలను పురస్కరించుకొని పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల వారికి ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటేషన్ నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉగాదితో ప్రకృతిలో వచ్చే పలు మార్పులను ఉగాది పచ్చడి యొక్క విశిష్టతను వివరించారు. ప్రకృతిలో వచ్చే సమయానుకూలమైన మార్పులను తట్టుకునే విధంగా పురాతన కాలం నుండి ఏర్పాటు చేసుకున్న పండుగల గురించి తెలిపారు. అదేవిధంగా వచ్చే అనేక రకాల అనారోగ్య సమస్యలకు ఈ ఉగాది పచ్చడి ఎలా ఉపయోగపడుతుందో తెలియజేశారు. ఉగాది పర్వదినం వెనుక ఉన్నటువంటి శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులకు వివరించారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చంద్రబాబు : వెలంపల్లి

ప్రజాశక్తి-వన్‌టౌన్: దళితుల ద్రోహి చంద్రబాబు అని, ఎస్సీల పైనా, వెనకబడిన వర్గాలపైనా దాడులు చేయిస్తున్న వ్యక్తి చంద్రబాబు అని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు మండిపడ్డారు. అసెంబ్లీ వేదికగా వైసిపి ఎమ్మెల్యేలపై దాడులను ఖండిస్తూ మంగళవారం స్థానిక తుమ్మలపల్లి కాలక్షేత్రం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద వైసిపి ఎస్సీసెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ రుహుల్లా, వైసీపీ నాయకులు బొప్పన భవకుమార్, డిప్యూటీ సీఎం నారాయణ స్వామి కుమార్తె కప లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సూచిక బోర్డులు ఏర్పాటు

ప్రజాశక్తి-భవానీపురం: సితార సెంటర్ వద్ద మంగళవారం భవానీపురం ట్రాఫిక్ సెక్టార్ సిఐ రామచంద్రరావు ఆధ్వర్యంలో గొల్లపూడి నుంచి సితార మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు వాహనదారులకు తెలిసే విధంగా ట్రాఫిక్ సూచికల బోర్డులను ఏర్పాటు చేశారు. నగరంలోని ముఖ్యప్రాంతాలు ఎంతెంత దూరంలో వున్నాయో వివరిస్తూ ఈ బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ అర్జునరావు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



మూడు నెలల్లో ఎర్రకట్ట బ్రిడ్జిని ఆధునీకరిస్తాం : కలెక్టర్

ప్రజాశక్తి-వన్‌టౌన్: రానున్న మూడు నెలల్లో ఎర్రకట్ట బ్రిడ్జిని ఆధునీకరిస్తామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. 55, 56 డివిజన్లలో మంగళవారం ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, కలెక్టర్ ఢిల్లీ రావు, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నాల దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ పర్యటించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి పర్యటించడం జరిగిందన్నారు. ఫోర్‌మెన్ బంగ్లా వద్ద ఉన్న ఎర్రకట్ట వంతెన మరమ్మతు పనులు పెండింగ్‌లో ఉండటం వల్ల త్వరగా పనులు ప్రారంభించాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. రానున్న వర్షాకాలంలో నైజం గేటు వద్ద కాల్వ నిండకుండా ఉండేందుకు సమగ్రమైన చర్యలు చేపట్టే విధంగా ప్రణాళికలు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 55, 56 డివిజన్ల కార్పొరేటర్లు శీరంశెట్టి పూర్ణచంద్రరావు, యలకలు చలపతిరావు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులకు పాల్పడిన హెచ్‌ఎం సస్పెన్షన్

ప్రజాశక్తి-విజయవాడరూరల్: విజయవాడ రూరల్ మండలం షాబాదలో విద్యార్థినులను లైంగిక వేధింపులకు గురి చేసిన ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని తల్లిదండ్రులు దేశశుద్ధి చేసిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. జక్కంపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని షాబాద ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పని చేస్తున్న కట్టా రామ్‌సాయి మద్యం సేవించి పాఠశాలకు రావడమే కాకుండా నాలుగు, ఐదు తరగతులు చదివే బాలికలను ఒక గదిలో ఉంచి వారిపై లైంగిక వేధింపులకు ప్రయత్నించాడు. ఆ సమయంలో ఇద్దరు బాలికలు బయటకు వచ్చి విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో వారు స్కూల్ వెళ్లి హెచ్‌ఎంకు దేహ శుద్ధి చేసి పాఠశాలలోని ఒక గదిలో బంధించారు. ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారులకు తెలియజేశారు. డిఇఒ సివి రేణుక ఆదేశాల మేరకు మండల విద్యాశాఖాధికారి ఎ.వెంకటరత్నం ఘటనపై విచారించారు. విచారణ అనంతరం పోలీసులు హెచ్‌ఎంపై కేసు నమోదు చేశారు. హెచ్‌ఎంను సస్పెండ్ చేసినట్లు డిఇఒ రేణుక తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతామన్నారు.

రాగి జావ పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ మరుపిళ్ల చిట్టి పాఠశాల, కస్తూరి సీతారామయ్య పాఠశాలలో మంగళవారం రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని కార్పొరేటర్ బోయి సత్యబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారానికి మూడు రోజులు కాకుండా పాఠశాల జరిగే అన్ని రోజులు ఈ రాగి జావాను పంపిణీ చేయాలని కోరారు. పౌష్టి ఆహారాన్ని అందించే వివిధ రకాల ఆహార పదార్థాలను విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైనవి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో నాడు నేడు ద్వారా జరిగే స్కూల్ అభివద్ధి పనులకు సకాలంలో బిల్లులు



చెల్లించకపోవడం వల్ల పనులు నిలిచిపోతున్నాయని తెలిపారు. 40, 44 డివిజన్లలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయరెడ్డి, మైలవరపు రత్నకుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.